

(డాక్టర్ వైయస్. రాజశేఖర రెడ్డి)

ఆయన సంతకమే మాకు స్ఫూర్తి
ఆయన ఆశయమే మాకు ఊపిరి
ఆయన ఆదర్శాలే మాకు ఆన

# వైయస్ఆర్ కాంగ్రెస్ మేనిఫెస్టో 2014

## తెలంగాణ

## జగన్ హామీలు

### 1. అమ్మఒడి



బిడ్డ భవిష్యత్తు కోసం
ఏ తల్లీ భయపడాల్సిన పనిలేదు.
పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు
తల్లికి ఊరట!
బిడ్డను బడికి పంపితే అమ్మ ఖాతాలోకి డబ్బు.
1 నుంచి 10వ తరగతి వరకు
ప్రతి బిడ్డకు నెలకు రూ.500.
ఇంటర్ చదివిస్తే రూ. 700, డిగ్రీలో రూ.1000
మీ పిల్లల్ని ఇంజనీర్లుగా, డాక్టర్లుగా తీర్చిదిద్దుతాం.

### 2. పింఛన్లు



అన్నం కోసం వృద్ధులు కూలి చేయకూడదు.
ప్రతి అవ్వకు తాతకు నెలకు రూ.700 పింఛను.
వితంతువులకు నెలకు రూ. 700.
వికలాంగులకు నెలకు రూ. 1000.
ప్రతి నియోజకవర్గంలో వృద్ధులకు,
అనాథలకు ఆశ్రమాలు స్థాపిస్తాం...
మండలస్థాయికి విస్తరిస్తాం.
అవ్వాతాతలకు ఇది మా భరోసా.

### 3. వ్యవసాయం

గిట్టుబాటు ధర, మద్దతు ధర ప్రభుత్వం బాధ్యత.
రూ.3000 కోట్లు స్థిరీకరణ నిధి
ఇక కరువులకు, వరదలకు భయపడాల్సిన పనిలేదు
రూ.2000 కోట్లతో ప్రతి ఏడాది ప్రత్యేక సహాయ నిధి
భూసార పరీక్షలు, రైతులకు సలహాలు,
సూచనల కోసం 102 సర్వీసు
ప్రతి రెండు జిల్లాలకు ఒక వ్యవసాయ కళాశాల.
విత్తనాలు, ఎరువులు, మందుల క్వాలిటీ
నియంత్రణ బాధ్యత 102 అనుసంధానంతో
కళాశాలలకే అప్పగిస్తాం.
108 లాగే పశుసంపదకు 103 అంబులెన్స్.
ప్రతి జిల్లాలో శీతల గిడ్డంగులు,
నిల్వ సామర్థ్యం పెంపు,
గ్రేడింగ్ వసతి, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్
మరియు ప్యాకేజింగ్ యూనిట్లు.
ఈ వ్యవస్థను రెవిన్యూ డివిజన్ స్థాయికి విస్తరిస్తాం.
వీటివల్ల రైతులకు మెరుగైన గిట్టుబాటుతో పాటు
గ్రామీణ ఉపాధి అవకాశాలు బాగా పెరుగుతాయి.
వ్యవసాయాన్ని మళ్లీ పండగ చేస్తాం.



### 4.డ్వాక్రా రుణాలు మాఫీ



డ్వాక్రా రుణాలు మాఫీ.
మహిళలకు, రైతులకు వడ్డీలేని రుణాలు...
డ్వాక్రా అక్కచెల్లెళ్లకు మా హామీ.

### 5.పల్లెల్లోకే పాలన

కార్డుల కోసం కాళ్లరిగేలా తిరగాల్సిన పనిలేదు.
రేషన్‌కార్డు, పెన్షన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు,
పక్కాఇంటి కార్డు ఇలా....
అన్ని కార్డులు, పత్రాలు ప్రతి గ్రామంలో,
ప్రతి వార్డులో 24 గంటల్లో జారీ.
ప్రతి గ్రామంలో, వార్డులో ప్రత్యేకంగా
ఒక ప్రభుత్వాఫీసు.
ప్రభుత్వాన్ని మీ ఇంటిముందుకే తెస్తాం...



### 6. పక్కా ఇళ్లు

2019 నాటికి గుడిసే లేని రాష్ట్రం... ఏటా 10 లక్షల ఇళ్లు నిర్మాణం.
ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు.
ప్రస్తుతం ఇల్లు ఇచ్చినా
యాజమాన్య హక్కు లేదు.
ఇల్లు ఇచ్చినపుడే ఆడపడుచు పేరున పట్టా.
ఇల్లు రుణంలో కాదు... ఇంటిమీదే రుణం
తెచ్చుకునేలా చేస్తాం.
ఇంటిని తాకట్టు పెట్టుకుని పావలా వడ్డీకే
రుణాలు తీసుకునే అవకాశం. ఉండటానికి నీడనిస్తాం... ఇంటి పత్రాలను
చేతికిస్తాం... ఆపదలో ఆదుకుంటాం.



### 7. ఆరోగ్య శ్రీ

ప్రతి పెద్దాసుపత్రిలో పేదలకు ఉచిత వైద్యం.
ఆరోగ్యశ్రీ నుంచి తప్పించిన అన్ని వ్యాధులనూ మళ్లీ చేరుస్తాం.
డాక్టర్ల కొరత లేకుండా జిల్లాకొక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి.
కార్డియాలజీ, క్యాన్సర్, కిడ్నీ, ఆర్థోపెడిక్,
న్యూరాలజీ వంటి ఫ్యాకల్టీ సూపర్ స్పెషాలిటీ
డాక్టర్లను జిల్లాలకు అనుసంధానం చేసి
రొటేషన్ పద్ధతిలో ఎక్కడా డాక్టర్ల కొరత
లేకుండా చేస్తాం.. ప్రభుత్వ ఆరోగ్య సంస్థలను
మరింత బలపరుస్తాం...
108, 104 సేవలను ఇంకా మెరుగుపరుస్తాం.
ఆరోగ్యశ్రీలో వైద్యం పొందిన వారు కోలుకునే
సమయంలో ఉపాధి లేనందున మందుల కోసం నెలకు రూ. 3000
సహాయం. నా కుటుంబం ఏ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుందో
అదే హాస్పిటల్లో మీకూ వైద్యం.



## 8. ఉచిత విద్యుత్

వ్యవసాయానికి రోజుకు 7 గంటల నిరంతర ఉచిత విద్యుత్.
పగటిపూటే రైతులకు కరెంటు.
2019 నాటికి విద్యుత్ కోతల్లేని రాష్ట్రం...
రైతు కుటుంబాల్లో  మళ్లీ కాంతులు పండిస్తాం.



## 9. 150 యూనిట్ల కరెంటు రూ. 100 కే...

తప్పుడు బిల్లులు, ఛార్జీల భారంతో ఇన్నాళ్లూ ఇక్కట్లు.
పెద్ద బిల్లులు కట్టకపోతే కనెక్షన్లే కట్ చేశారు.
ఏం చేయాలో తెలియక బిక్కుబిక్కుమంటూ
నిరుపేద కుటుంబాలు కరెంటు కోసం
పక్కమార్గాలు వెతుక్కుంటున్నాయి. ఇకపై ఈ చీకట్లు ఉండవు...
150 యూనిట్ల వరకు నెలకు రూ.100కే కరెంటు ఇస్తాం
3 బల్బులు, 2 ఫ్యాన్లు, ఒక టీవీ ఉన్న ఇంట్లో
విద్యుత్ వాడాలంటే భయపడే పరిస్థితి లేకుండా చేస్తాం.



## 10. బెల్టు షాపుల నిర్మూలన

ప్రతి పల్లెలో అదే గ్రామానికి చెందిన 10 మంది మహిళా పోలీసులు.
గ్రామాల్లో బెల్టు షాపులు పూర్తిగా మాయం.
నిరుపేద కుటుంబాల్లో సరికొత్త వెలుగులు.
మద్యం మహమ్మారి నా అక్కచెల్లెళ్ల జీవితాలను ఛిద్రం
చేయకుండా, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉద్యమిస్తాం.



## 11. యువతకు భవిత

ఒక అన్నలా నా తమ్ముళ్లు, చెల్లెళ్ల కోసం ఉద్యోగాలు వచ్చేలాగా శ్రమిస్తాను.
చదువుకునే ప్రతి ఒక్కరికీ అండ... ఉద్యోగం వచ్చేదాకా తోడు.
అంతర్జాతీయ స్థాయి చదువు ప్రతి ఒక్కరి హక్కుగా మారుస్తాం.
చదువుకున్న ఏ ఒక్కరికీ భవిష్యత్తుపై భయం లేకుండా చేస్తాం.







నమ్మకానికి, విశ్వసనీయతకు ప్రతిరూపం

చరిత్రను మార్చే పాలన

వై.యస్. జగన్.

# లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| మా సంకల్పం | 5 |
| అవినీతికి తావులేని పారదర్శక పాలన | 5 |
| పార్టీ అధ్యక్షుడి ప్రాధాన్యాలు | 6 |
| జగన్ వాగ్దానాలు | 7 |
| మా మాట | 8-12 |
| తెలంగాణలో అణువణువునా వైయస్సార్ అభివృద్ధి వీణ | 13-14 |
| భారతదేశ 29 వ రాష్ట్రంగా తెలంగాణ | 15 |
| జలయజ్ఞం - వ్యవసాయం | 20-21 |
| వైయస్సార్ వారసత్వం | 23-24 |
| వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం | 26 |
| పరిపాలన | 27-28 |
| మహిళా సాధికారత | 29 |
| యువజన సాధికారత | 29 |
| వెనుకబడిన తరగతుల సంక్షేమం | 31 |
| ఎస్సీ, ఎస్టీల సంక్షేమం | 32-33 |
| హిందూ - మైనార్టీల సంక్షేమం | 33-34 |




## మా సంకల్పం:

మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డిగారు ప్రారంభించిన సంక్షేమ పథకాలు ఈ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో, ప్రతి ప్రాంతంలో, ప్రతి మనిషికీ, ప్రతి గడపకూ కుల, మత, పార్టీ భేదాలు లేకుండా అందాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆ పథకాలను సమర్థంగా అమలు చేయటమే కాకుండా వాటిని మరింతగా తీర్చిదిద్దుతాం.

ఆరోగ్యశ్రీ, రూపాయికి కిలో బియ్యం, పెంచిన పింఛన్లు, బలహీన వర్గాలకు గృహ నిర్మాణం, భూ పంపిణీ- అభివృద్ధి, పూర్తి ఫీజు రీయింబర్సుమెంట్, వైయస్ఆర్ అమ్మ ఒడి, సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు, చేనేత కార్మికుల ప్యాకేజీ, కల్లు గీత కార్మికుల ప్యాకేజీ, ముస్లిం మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్, మైనారిటీల కళ్యాణమస్తు, హిందూ దేవాలయాలు- సంస్థల పటిష్టం, రైతులు, చేనేత కార్మికులు, వికలాంగులకు, స్వయం సహాయక బృందాలకు ఇచ్చే వడ్డీ లేని రుణాలు... లాంటి పలు పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తాం. ఈ పథకాల ద్వారా రాష్ట్రంలోని 80 శాతం ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. ఎన్ఆర్ఈజీ పథకం వల్ల బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు అధిక సంఖ్యలో నేరుగా లబ్ధి పొందారు. వడ్డీ లేని రుణాలతో పనిముట్లు కొనుగోలు చేసుకునేందుకు స్వయం సహాయక బృందాలుగా ఏర్పడేలా గ్రామీణ ప్రాంతాలలోని చేతివృత్తుల వారిని ప్రోత్సహిస్తామని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేస్తోంది.

ఇది మీ పార్టీ. మీ ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు, వైఎస్ఆర్‌గారి సంక్షేమ పథకాలను కాపాడుకునేందుకు పుట్టిన పార్టీ. కాబట్టి మీ మద్దతుతో ఈ ఎన్నికల్లో చరిత్రలో ఏనాడూ, ఏ పార్టీకి అందనంతటి ఘన విజయం సాధించబోతున్నాం. మన పార్టీ నుంచి అత్యధిక సంఖ్యలో ఎమ్మెల్యేలను శాసనసభకు, ఎంపీలను లోక్‌సభకు పంపించబోతున్నాం.

> 'ఎవరినైనా బలహీనవర్గాలు అని అంటున్నామంటే అది వాళ్ల ఆర్థిక స్తోమతను బట్టే. మేధస్సులో వాళ్ళు ఎవరికీ తీసిపోరు'
>
> -వైయస్ రాజశేఖర్ రెడ్డి

సాగుతాం. ప్రజలకు మరింత జవాబుదారీగా నిర్ణయాలు తీసుకునే సంకల్పంతో మేమే ఒక ప్రతిపాదన చేస్తున్నాం.

అధికారంలోకి రాగానే రాష్ట్ర హైకోర్టుకు, కాగ్‌కు మేమే విజ్ఞప్తి చేస్తాం. పరిపాలనకు సంబంధించి అత్యున్నత నిర్ణయాలను నిర్ణయాల అమలుకు ముందే పరిశీలించే వ్యవస్థను సూచించాల్సిందిగా కోరతాం.



## అవినీతికి తావులేని పారదర్శక పాలన

వైఎస్ఆర్ కాంగ్రెస్ అవినీతి రహిత పాలనకు కట్టుబడి ఉంది. అధికారంలోకి వచ్చిన వెంటనే విధానాల్లో అత్యున్నత పారదర్శకతతో పాలన సాగిస్తుంది. కొత్త రాష్ట్ర నిర్మాణం ఒక మహత్తరమైన కార్యక్రమం. అంతటి బాధ్యతను భుజస్కంధాలమీద మోస్తున్నప్పుడు, పారదర్శకంగా... ఎలాంటి విమర్శలకు తావు లేకుండా పరిపాలన నిర్ణయాలు ఉండాలి. తమకు అనుకూలమైన తెలుగుదేశం పార్టీ విధానాలకు అనుగుణంగా... నిత్యం వైఎస్ఆర్‌మీద, వైఎస్ఆర్ కాంగ్రెస్‌మీద, పార్టీ అధ్యక్షుడిమీద ఏళ్ళ తరబడి బురద పూయటమే ఈ రాష్ట్రంలో ఎల్లో మీడియా పనిగా మారింది. వారి విమర్శలకు వెరవబోము. నిర్మాణంలో ముందుకు



అలాంటి వ్యవస్థ ద్వారా ఆ తరవాత విమర్శలకు తావు లేకుండా ప్రభుత్వ నిర్ణయాలను ప్రీ ఆడిట్‌కు పెడతాం. నిర్ణీత వ్యవధిలో అత్యున్నత నిర్ణయాలమీద స్క్రూటినీ చేయాల్సిందిగా కోరతాం. అవినీతి అంటూ గగ్గోలు చేయటాన్నే ఉద్యోగంగా పెట్టుకున్నవారి నోళ్ళు మూయించటమే కాకుండా ప్రభుత్వ నిర్ణయాలను వేగవంతం చేయాల్సిన సమయం ఇది. హైకోర్టు, కాగ్ సూచనల మేరకు ప్రీ ఆడిట్ వ్యవస్థ ద్వారా సత్వరం పరిపాలన నిర్ణయాలను పరిశీలించి ధ్రువీకరించటం పారదర్శకమైన, వేగవంతమైన, స్వచ్ఛమైన, అవినీతి రహిత పాలనలో మరో ముందడుగు అవుతుందని భావిస్తున్నాం.




## పార్టీ అధ్యక్షుడి ప్రాధాన్యాలు

### 1. అమ్మ ఒడితో అక్కాచెల్లెళ్లకు భరోసా

ఇవాళ పూట గడవడానికి పనులకు పోవాల్సిన పరిస్థితి పేద కుటుంబాల్లో అక్కా చెల్లెమ్మలది. ఒక్క రోజు కూలికెళ్తే రూ.100-150 వస్తుంది. దాంతో మూడు రోజులు గడిచిపోతోంది. నాలుగో రోజుకు మళ్లీ పనికిపోవాల్సిందే. పని దొరక్కపోతే పస్తులుండాల్సిందే. దీంతో బడికి పంపాల్సిన తమ పిల్లల్ని కూడా పన్లోకి తీసుకెళ్తే మరో రూ.50 వస్తే మొత్తం కలిపి నాలుగైదు రోజులు గడిచిపోతుంది కదా అనుకుంటున్నారు అక్కాచెల్లెళ్లు. అలాంటి అక్కాచెల్లెళ్ల జీవితాన్ని మార్చేలా వైయస్సార్ అమ్మఒడి ప్రవేశపెడతాం. ఇందుకు అక్కాచెల్లెళ్లు చేయాల్సింది తమ పిల్లలను పనికి కాకుండా బడికి పంపడమే. వారిని డాక్టర్లు, ఇంజినీర్లు, కలెక్టర్లు వంటి పెద్దపెద్ద చదువులు చదివించే బాధ్యత నాది. అలా బడికి పంపిన అక్కా చెల్లెళ్లకు ఒక బిడ్డకు రూ.500 చొప్పున, ఇద్దరు పిల్లలకు రూ.1000 నెలనెలా వారి బ్యాంకు ఖాతాలో వేసి 'అమ్మ ఒడి' పథకానికి శ్రీకారం చుడతాం. రేపు ఇదే పిల్లలు పెద్ద పెద్ద ఉద్యోగాల్లో చేరి ముసలి వయసులో ఉన్న ఇదే అక్కా చెల్లెళ్లకు ఆసరాగా నిలవాలన్నదే అమ్మ ఒడి ద్వారా మా ఆశ.

### 2. పింఛను రూ.700 చేస్తా

ఇవాళ వయసు, శరీరం సహకరించకపోయినా.. అవ్వా తాతలు పన్లోకి పోతున్నారు. నేను చాలా గ్రామాల్లోకి వెళ్లి అవ్వాతాతల్ని ఆప్యాయంగా పలకరిస్తే.. 'నాయనా. మీ నాయన పుణ్యంతో ఇస్తున్న రూ.200 పెన్షన్ ఒక పూట భోజనానికే సరిపోతోంది. మూడుపూటలా తినాలంటే పనికిపోవాలి కదా' అంటున్నారు. అలాంటి అవ్వా తాతలకు భరోసా ఇస్తూ.. దివంగత మహానేత పైనుంచి చూసి గర్వపడేలా రూ.200 పెన్షన్‌ను రూ.700 చేస్తానని మాటిస్తున్నా.''

### 3. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి

''రైతులు పంటలు పండిస్తున్నా.. మద్దతు ధర లేక, గిట్టుబాటు ధర దొరక్క సతమతమవుతున్నారు. పండిన పంట అమ్ముకున్న రెండు మాసాలకే ధర రెండింతలవుతోంది. ఇక మీదట రైతన్నలు మద్దతు ధర కోసం ఆందోళన చెందాల్సిన అవసరం రాకుండా వారిలో భరోసా నింపేందుకు రూ.3 వేల కోట్లతో స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తాం. మద్దతు ధరపై భరోసా ఇస్తాం.''

### 4. డ్వాక్రా రుణాలు రద్దు

''డ్వాక్రా అక్కాచెల్లెళ్లు తీసుకున్న రుణాలకు నెలకు రూ.2 వేలు చొప్పున ప్రతి నెలా ఒకటో తేదీన వాయిదా కట్టకపోతే వడ్డీ మీద వడ్డీ కట్టాల్సిన పరిస్థితి. దీంతో తమ పిల్లల్ని కూడా పన్లోకి తీసుకెళ్తున్నారు. అమ్మ ఒడి పథకంతో పాటు అక్కాచెల్లెళ్లకు కొత్త జీవితం ఇచ్చేందుకు డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తాం.''

### 5. ఏ కార్డయినా 24 గంటల్లోనే..

''ఏ వార్డుకు, గ్రామానికి వెళ్లినా.. అన్నా.. మాకు ఇల్లు లేదు, మాకు రేషన్‌కార్డు లేదు, మాకు పెన్షన్ లేదంటూ చెప్తున్నారు. రానున్న సువర్ణయుగంలో ఏ కార్డు కావాలన్నా.. ఏ నాయకుడి చుట్టూ తిరగనక్కర్లేకుండా మీ గ్రామం, మీ వార్డులోనే ఒక ఆఫీసు పెడ్తా. అందులో ఓ కంప్యూటర్, రెటీనా మిషన్, ప్రింటర్, లామినేషన్ మిషన్ పెట్టి 24 గంటల్లో ఏ కార్డయినా అందించేలా ఐదో సంతకం పెట్టబోతున్నా.''



## జగన్ వాగ్దానాలు...

### 6. ఐదేళ్లలో 50 లక్షల ఇళ్లు..

''ఇవాళ ఏ గ్రామానికి వెళ్లినా.. ఇల్లు లేదు.. ఇప్పించండని కోరుతున్నారు. వైఎస్సార్ బతికున్నపుడు దేశం మొత్తం మీద 47 లక్షల ఇళ్లు కడితే.. ఆయన హయాంలోనే ఒక్క రాష్ట్రంలోనే 48 లక్షలు ఇళ్లు కట్టారు. ఇవాళ 2014లో ఉన్నాం. 2019లో ఏ గ్రామానికి వెళ్లి ఇల్లు లేని పేదవారెవరని అడిగితే.. ఏ ఒక్కరూ చెయ్యెత్తే పరిస్థితి ఉండకూడదంటే ఐదేళ్లలో 50 లక్షల ఇళ్లు నిర్మించాలి.''

### 7. జిల్లాకొక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

''రాజశేఖరరెడ్డిగారి కలల పథకం ఆరోగ్యశ్రీ. ఆరోగ్యశ్రీ కార్డుంటే జేబులో రూ.2-3 లక్షలున్నట్టేనని ప్రతి పేదవాడూ గర్వంగా చెప్పుకునేవారు. ఆయన మరణం తర్వాత ఈ పథకం నుంచి 133 రోగాల్ని తొలగించారు. ఇందులో భాగమైన 104కు ఫోన్ చేస్తే తమకే ఏడు మాసాలుగా జీతాలివ్వలేదన్న సమాధానం వస్తోంది. 108కు ఫోన్ చేస్తే 20 నిమిషాల్లో రావాల్సిన అంబులెన్స్ గంటసేపటికైనా.. వస్తుందో.. రాదో తెలియని పరిస్థితి. ఏదైనా గుండె జబ్బో.. యాక్సిడెంటో జరిగి పెద్ద ఆస్పత్రికి వెళ్లాలంటే భయపడే రోజులివి. వైద్యానికి రూ.లక్షలు చెల్లించే స్థోమత లేక రూ.3, 4, 5 వడ్డీకి డబ్బులు తెచ్చి తమవారిని బతికించుకున్నా.. ఆ ఆనందం నిలవకుండా.. చేసిన అప్పు తీర్చడానికి జీవితాంతం కుటుంబమంతా ఊడిగం చేయాల్సిన పరిస్థితి. అయినా అప్పు తీరుతుందో.. లేదో తెలియని పరిస్థితి. ఆస్పత్రికి వెళ్లినా.. సరిగ్గా పట్టించుకోరు. ఏమని అడిగితే.. ప్రభుత్వం ఆస్పత్రులకు నిధులివ్వట్లేదని చెప్తున్నారు. ప్రతి పేదవాడికీ ఆరోగ్యం హక్కుగా.. జిల్లాకో సూపర్స్పెషాలిటీ ఆస్పత్రి కట్టిస్తాం. దివంగత మహానేత గర్వపడేలా.. ఆయన కలల పథకం ఆరోగ్యశ్రీ రూపురేఖలు మారుస్తాం.''

### 8. కరెంటు కోతల్లేని రాష్ట్రం..

''గ్రామాల్లోకి వెళ్లి ఏ ఇంట్లో స్విచ్ ఆన్ చేసినా.. కరెంటు ఉంటుందో.. లేదో తెలియదు. రైతన్నలకు కరెంట్... పేరుకే ఏడు గంటలు. ఐదు గంటలు కూడా ఇవ్వని పరిస్థితి. అదికూడా పగటిపూట కొంత.. రాత్రి పూట కొంత. రాత్రిపూట స్టార్టర్ బటన్ ఆన్ చేసేటపుడు తేలో.. పామో.. కుట్టే పరిస్థితి రోజూ చూస్తున్నాం. 2019 నాటికి విద్యుత్ కోతల్లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది నా ఆశ.. రైతన్నకు ఏడు గంటల విద్యుత్ పగటిపూటే అందించే ఏర్పాటు చేస్తాం.''

### 9. రూ. 100 కే 150 యూనిట్ల కరెంటు

''మూడు లైట్లు, రెండు ఫ్యాన్లు, ఒక టీవీ వాడే పేదలు 150 యూనిట్లు వాడితే... నెలకు రూ. 100కే కరెంటు ఇచ్చే ఏర్పాటు చేస్తాం.''

### 10. బెల్టు షాపులే లేకుండా చేస్తాం..

''పేదరికం పోవాలంటే.. ప్రతి కుటుంబంలో ఒకరు డాక్టరో.. ఇంజినీరో.. కలెక్టర్ లాంటి పెద్దపెద్ద చదువులు చదవాలి. అయితే ఇవాళ ప్రతి గ్రామంలో బెల్ట్‌షాపులు కళ్లముందే కనపడుతుండంతో.. చదువుకున్నవాళ్లు మద్యానికి బానిసలవుతున్నారు. అధికారం వైయస్సార్ కాంగ్రెస్‌కు ఇస్తే ఒక్క బెల్ట్‌షాపు కూడా లేకుండా చేస్తా. ఒక్కో గ్రామం నుంచి పది మంది అక్కా చెల్లెళ్లను మహిళా పోలీసులుగా చేస్తాం. నియోజకవర్గానికి ఒక్క దగ్గరే మద్యం ఉంటుంది. అక్కడ కూడా ధరలు షాక్ కొట్టేలా చేస్తాం. ఏ త్రీస్టారో.. ఫైవ్ స్టార్ హోటళ్లకో వెళ్లి తాగే శ్రీమంతులు రోగాలొస్తే అట్నుంచటే.. ఆస్పత్రులకు పోయి వైద్యం చేయించుకోవాలి తప్ప.. పేదలు అనారోగ్యం పాలవకుండా చేస్తాం.''





### 11. చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగ భరోసా..

''నేను చంద్రబాబు నాయుడిలా అబద్ధాలు చెప్పను. కోట్ల ఉద్యోగాలిస్తానని మోసం చేయలేను. చదువుకున్న, చదువు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగ భరోసా ఇస్తాం. గత నాలుగున్నరేళ్లుగా ఇంటిని వదిలి నేను ఎండనకా.. వాననకా.. రాత్రనకా.. పగలనకా.. పడ్డ కష్టం మీకు తెలుసు. అంతే కష్టపడి... నా తమ్ముడి ఉద్యోగం కోసం ఎంతగా తపిస్తానో.. అంతే స్థాయిలో చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగ భరోసా కల్పిస్తా.''



## మా మాట...

■ **ప్రతి సిలిండర్‌పై రూ.100 తగ్గిస్తాం**

ప్రతి కుటుంబానికి వంట గ్యాస్ సిలిండర్ల మీద ఏడాదికి 12కు మించకుండా ఒక్కో దానిపై రూ. 100 సబ్సిడీ ఇస్తాం.

■ **ఇక 30 కిలోల బియ్యం**

2009లో వైఎస్ఆర్ ఇచ్చిన హామీని అమలు చేసేందుకు ప్రస్తుతం అమలులో ఉన్న కిలో రూపాయి బియ్యాన్ని కుటుంబంలో ఒక్కొక్కరికీ 6 కిలోల చొప్పున 30 కిలోల వరకు పంపిణీ చేస్తాం. ప్రస్తుతం కిలో రూపాయి బియ్యం ఒక్కొక్కరికీ నాలుగు కిలోల చొప్పున మాత్రమే పంపిణీ జరుగుతోంది.

■ **60 ఏళ్లకే పింఛన్**

వృద్ధుల పింఛన్ వయోపరిమితిని 65 నుంచి 60 సంవత్సరాలకు తగ్గిస్తాం.

■ **సబ్‌ప్లాన్ నిధులకు రక్షణ**

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మళ్ళకుండా పూర్తి చర్యలు తీసుకుంటాం.

■ **ఎస్సీ ఎస్టీలకు ఎకరం భూమి**

ఎస్సీ, ఎస్టీలలో భూమి లేని ప్రతి నిరుపేద కుటుంబానికి సాగునీటి సదుపాయం కల్పించి ఒక ఎకరం భూమిని ఇస్తాం.

■ **ఎస్సీలుగా దళిత క్రైస్తవులు**

దళిత క్రిస్టియన్ల ఆర్థిక, సామాజిక పరిస్థితుల్లో ఎలాంటి మార్పులేకపోయినా కేవలం మత మార్పిడి చేసుకున్నారనే ఒకే ఒక్క కారణంతో, వారికి అన్యాయం జరుగుతున్న నేపథ్యంలో... వారిని షెడ్యూల్డు కులాల వారిగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ.. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అసెంబ్లీలో మరో తీర్మానం చేసి కేంద్రం మీద ఒత్తిడి తీసుకువస్తాం.

■ **బీసీలకు రూ.12,000 కోట్ల సబ్‌ప్లాన్**

బీసీల సంక్షేమానికి రూ. 12000 కోట్లు కేటాయిస్తాం. చేనేత కార్మికుల సంక్షేమానికి రూ. 1200 కోట్లు కేటాయిస్తాం.



■ **బలహీన వర్గాలకు తోడుగా...**

బలహీన వర్గాల నివాస కాలనీలలో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్ల సదుపాయాలు కల్పిస్తాం. ఈ

కాలనీలన్నింటిలో రోడ్లు, పారిశుధ్య వసతులు కల్పిస్తాం.

### ఈబీసీలకు...

బీసీలతో సమానంగా ఆదాయ పరిమితిని 2.5 లక్షలకు పెంచి విద్య, వైద్య పథకాలైన ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తాం.

### మొత్తం ఫీజు మేమే కడతాం

రోశయ్య, కిరణ్ ప్రభుత్వాలు ఫీజు రీయింబర్స్‌మెంటును అరకొరగా చెల్లించి నీరుగార్చాయి. అధికారంలోకి రాగానే పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అమలు చేస్తాం.

### ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు

అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో సదుపాయాలు విస్తృత పరిచి, ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచుతాం.

### గీతన్నలకు అండగా...

కల్లు గీత కార్మికులు కల్లు గీసే సమయంలో చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తూ పడి మరణిస్తే.. వారి కుటుంబాలకు రూ. 3 లక్షల వరకూ నష్టపరిహారం అందజేస్తాం. నెలలోగానే ఈ మొత్తాన్ని చెల్లిస్తాం. గీత కార్మికుడు అంగవైకల్యానికి గురై, శాశ్వతంగా వృత్తికి అనర్హుడు అయితే రూ.1.5 లక్షలు చెల్లిస్తాం.

తాటి, ఈత, కొబ్బరి, ఖర్జూర ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం.

### చేనేతల రుణం మాఫీ...

చేనేత కార్మికులు వ్యక్తిగతంగా తీసుకున్న రుణాలు మాఫీ చేస్తాం. చేనేత కార్మికులకు రూ లక్ష వరకూ వడ్డీ లేని రుణాలివ్వటమే కాకుండా వారికి చేనేత షెడ్డుతో కలిపి ఇల్లు కట్టించి ఇస్తాం. మరమగ్గాల చేనేత కార్మికులకు యూనిట్‌కు రూ. 1.50కి విద్యుత్ సరఫరా చేస్తాం. ముడి పదార్థాలమీద సబ్సిడీ పెంచుతాం. జనతా వస్త్రాల పథకాన్ని పునరుద్ధరించటం ద్వారా అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ, పాఠశాలల్లోనూ చేనేత వస్త్రాల వినియోగాన్ని తప్పనిసరి చేస్తాం. ఆర్టిజాన్ కార్డులపై ప్రయోజనాలు కల్పిస్తాం.

### చేనేతల పింఛన్ రూ.1000

చేనేత కార్మికుల పింఛన్‌ను రూ. 1000కి పెంచుతాం. వారి జీవనాన్ని మెరుగుపరచటానికి కావాల్సిన మరికొన్ని చర్యలను కూడా మేనిఫెస్టోలో పొందుపరిచాం.

### ఎస్టీలుగా...

బోయ, వాల్మీకి, కొండ కుమ్మరి, వడ్డెర, మత్స్యకారుల్లో మరికొన్ని కులాలను షెడ్యూల్డు తెగల జాబితాలో చేర్చటానికి అవసరమైన చర్యలన్నింటినీ తీసుకుంటాం. ఇందుకు అసెంబ్లీలో తీర్మానం చేస్తాం.

### వృద్ధులు, అనాథల కోసం

ప్రతి నియోజకవర్గానికీ వృద్ధాశ్రమం, అనాథాశ్రమం కలిపి నిర్మిస్తాం. క్రమేపీ వాటిని మండలాలకు విస్తరించాలన్నది మా సంకల్పం.

> 'బీడుబడిన తెలంగాణ భూముల్లో జలయజ్ఞంతో ఆనందపు సిరులు పండాలి'
>
> -వైయస్ రాజశేఖర్ రెడ్డి

### గిరిజన విశ్వ విద్యాలయం

కొన్ని ప్రత్యేక విద్యా సంస్థలతో పాటు గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తాం.



### తెలుగుకు వెలుగు

తెలుగు విశ్వ విద్యాలయం, తెలుగు అకాడమీలను ఏర్పాటు చేస్తాం. మహానేత వైఎస్సార్ హయాంలోనే తెలుగుకు అత్యంత ప్రాచీనభాష హోదా దక్కిన విషయం తెలిసినదే. ఆ బాటలోనే తెలుగు కవులను, కళాకారులను, సాహితీ వేత్తలను ప్రోత్సహిస్తాం. సాహిత్య అకాడమీ, లలిత కళా అకాడమీలను పునరుద్ధరిస్తాం.



### ప్రతి గ్రామానికీ మినరల్ వాటర్

ప్రతి గ్రామంలోనూ మినరల్ వాటర్‌ను నామమాత్రపు ధరలకే సరఫరా చేసేందుకు ప్రభుత్వ నిధులతో రివర్స్

ఆస్మోసిస్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తాం. తద్వారా నీటి కాలుష్య వ్యాధులను నివారిస్తాం. ప్లాంట్ల నిర్వహణలో స్థానిక నిరుద్యోగ యువతకు ప్రాధాన్యం కల్పిస్తాం.

## జిల్లాలకు మహర్దశ

- జిల్లాకు ఒక ఎయిర్‌పోర్టు, ఒక యూనివర్శిటీ, ఒక సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, రెండు జిల్లాలకు ఒక వ్యవసాయ కళాశాల, ప్రతి జిల్లాకు ఆగ్రి ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటు చేస్తాం.
- అంతర్జాతీయ మార్కెట్లో ఉండే అవకాశాల ప్రాతిపదికన ప్రతి



జిల్లాలో ఒక గ్రోత్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తాం
- ప్రతి జిల్లాలోనూ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు ద్వారా సంఘటిత లేదా అసంఘటిత రంగంలో పనిచేసే మన కార్మికులందరూ నిరాటంకంగా వారి నైపుణ్యాలను మెరుగుపరచుకునే విధంగా ప్రత్యేక సంస్థలను ప్రోత్సహిస్తాం.
- అన్ని జిల్లా ప్రధాన కేంద్రాలలోనూ ఆగ్రో ప్రాసెసింగ్ జోన్లను ఏర్పటు చేస్తాం. త్వరలోనే వాటిని రెవెన్యూ డివిజన్ ప్రధాన కేంద్రాలకు కూడా విస్తరింపజేస్తాం.

## వ్యవసాయంలో మరో విప్లవం

రాష్ట్రంలో మూడు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ప్రతి రెండు జిల్లాలకు వ్యవసాయ డిగ్రీ కళాశాల, పంటలనుబట్టి ఒకటి చొప్పున వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేస్తాం. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల క్వాలిటీ కంట్రోల్, పర్యవేక్షణ బాధ్యతలను ఈ పరిశోధనా కేంద్రాలకు అప్పగిస్తాం. ఈ పరిశోధనా కేంద్రాలకు అనుబంధంగా భూసార పరీక్షలు, వ్యవసాయ సూచనల కోసం మొబైల్ క్లినిక్‌లు(102) ఏర్పాటు చేస్తాం. ఈ మొబైల్ క్లినిక్‌లు రైతులు ఫోన్ చేయగానే వారి పొలాలకు వద్దకు వచ్చి నమూనాలు సేకరించే ఏర్పాటు చేస్తాం. పరిశోధన కేంద్రాలను వ్యవసాయ విశ్వ విద్యాలయానికి అనుసంధానం చేస్తాం.

### పశువులకు రక్షగా 103

ప్రతి మండలానికీ ఒక మొబైల్ వెటర్నరీ క్లినిక్. 103 నెంబరు డయిల్ చేయగానే 20 నిమిషాల్లో అంబులెన్స్ సదుపాయం. కృత్రిమ గర్భోత్పత్తి ద్వారా పశు సంపద అభివృద్ధికి, పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి మండలంలో కనీసం ఒక పశు వైద్యశాలనైనా ఏర్పాటు చేస్తాం. మొబైల్ వెటర్నరీ క్లినిక్‌లను కూడా వ్యవసాయ విశ్వ విద్యాలయాలకు అనుసంధానం చేస్తాం.

### రైతులకు వడ్డీ లేని రుణాలు

రైతులకు వడ్డీ లేని పంట రుణాలు అందిస్తాం. యాంత్రీకరణను ప్రోత్సహించటానికి రైతులకు వ్యవసాయ యంత్రాల కొనుగోలుపై సబ్సిడీలు అందజేస్తాం.

### కరువు-వరదల్లో తక్షణ సాయం కోసం రూ.2000 కోట్లు

ప్రకృతి విపత్తుల సమయాల్లో రైతును కేంద్ర ప్రభుత్వం సహాయం వచ్చే వరకు ఎదురుచూడకుండా వెంటనే ఆదుకునేందుకు రూ. 2000 కోట్లతో కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తాం.

### రుణ మాఫీకి ఒత్తిడి

ప్రతి ఏటా వరదలు, తుపాన్లతో... మరో పక్క కరవుతో రాష్ట్రం అల్లాడుతున్న నేపథ్యంలో పంటలు, పండ్లతోటలు, ఫిషింగ్ హార్బర్లు, పశువులు కోల్పోయి, తీవ్రంగా నష్టపోయిన రైతులను రుణాల ఊబి నుంచి గట్టెక్కించటానికి సరికొత్త రుణ మాఫీ పథకాన్ని ప్రవేశపెట్టాలని కేంద్రప్రభుత్వాన్ని చాలాసార్లు అభ్యర్థించాం. సరికొత్త రుణ మాఫీ పథకాన్ని కేంద్రం తెచ్చేలా మేం కృషిచేస్తాం.

### మరిన్ని గోదాములు

వ్యవసాయోత్పత్తులను నిల్వ చేయడానికి ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించటానికి అదనంగా 40 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో గిడ్డంగులు ఏర్పాటు చేస్తాం. అదే విధంగా రైతులకు వారి ఉత్పత్తులపై తగిన ప్రతిఫలం లభించేలా చూసేందుకు శీతల గిడ్డంగులు, ఆధునిక వసతులు కలిగిన గిడ్డంగులను నిర్మిస్తాం. వ్యవసాయ ప్రాసెసింగ్, గ్రేడింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ సదుపాయాలను విస్తరించటం ద్వారా రైతును, వ్యవసాయరంగాన్ని పరిపుష్టం చేస్తాం. తద్వారా, త్వరగా పాడైపోయే వ్యవసాయ ఉత్పత్తులను రైతులు నిల్వ చేసుకునే సదుపాయం కల్పిస్తాం.

## ఆరోగ్యశ్రీకి మళ్ళీ వైభవం



### మరింత మానవత్వం

- ఆరోగ్యశ్రీ నుంచి తొలగించిన 133 వ్యాధులను మళ్ళీ ఆ పథకంలో చేర్చి, మరిన్ని ఆస్పత్రుల్లో పథకం అమలయ్యేలా చూస్తాం. బధిరులకు, మూగవారికి...



ప్రత్యేకంగా కాక్లియర్ ఇంప్లాంట్ వంటి ఖరీదైన వైద్యానికి అయ్యే పూర్తి ఖర్చును రీయింబర్సు చేస్తాం. ఈ ఖర్చు ఒక్కోసారి రూ. 6 లక్షల వరకూ ఉంటుంది.

**■ మరిన్ని 104, 108 వాహనాలు**

- 108, 104 వాహనాల సంఖ్యను మరింతగా పెంచి ఆరోగ్య సేవల రంగాన్ని పటిష్టం చేస్తాం.

**■ ప్రతి ఒక్క జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి**

- ప్రతి జిల్లా కేంద్రంలోనూ వైద్య కళాశాలతో అనుబంధం ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి మేం కట్టుబడి ఉన్నాం.
- ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ సరిపడినన్ని మందులు, వైద్యులు, సిబ్బంది ఉండేలా చూస్తాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు వైద్య రంగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయటానికి మేం అత్యధిక ప్రాధాన్యత ఇస్తాం.
- ఆపరేషన్ లేదా తీవ్ర ప్రాక్చర్లకు వైద్యం పొంది ఆసుపత్రి నుంచి బయటపడినా పనిచేయలేని రోగికి ఉపాధి, మందుల కోసం నెలకు రూ. 3000 చొప్పున సహాయం చేస్తాం.

**■ మెడికల్ పీజీ సీట్లు రెట్టింపు**

- ఎయిమ్స్ తరహా సూపర్ స్పెషాలిటీ మెడికల్ కాలేజీ ఏర్పాటుచేసి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ సీట్ల సంఖ్యను రెట్టింపు చేస్తాం.

**■ శాంతి భద్రతలకు అత్యధిక ప్రాధాన్యం**

శాంతి భద్రతలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తాం. మహిళలమీద, పిల్లలమీద నేరాలను తీవ్రంగా పరిగణిస్తాం. వాటి నిరోధానికి కావాల్సిన చర్యలు చేపడతాం.

**■ ర్యాగింగ్ నిరోధం**

కళాశాలల్లో ర్యాగింగ్ నిరోధ చట్టాలను తు.చ. తప్పకుండా అమలు చేస్తాం.

**■ ఆర్టీసీని ఆదుకుంటాం**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన ప్రభుత్వ రంగ సంస్థలున్నాయి. మారు మూల ప్రాంతాల్లో, ఇతర బస్సు ఆపరేటర్లు నడపటానికి కూడా ఇష్టపడని కుగ్రామాలకు సైతం రవాణాసదుపాయాలు కల్పించటమే కాకుండా వరుసగా అనేక జాతీయ అవార్డులు గెలుచుకున్న అద్భుత చరిత్ర ఆర్టీసీకి ఉంది. అలాంటి ఆర్టీసీని తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రైవేటైజేషన్ అంచులకు వెళ్ళిన విషయం అందరికీ తెలుసు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీని కాపాడతాం అని మాట ఇస్తోంది. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల ప్రయోజనాల పరిరక్షణకు, వారి ఉన్నతికి పార్టీ కట్టుబడి ఉంటుంది. అధికారంలోకి రాగానే కమిటీ నియామకం ద్వారా కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజేషన్‌పై సిఫార్సులు కోరతాం. ఆ సిఫార్సుల మేరకు ఆర్టీసీ కార్మికులను రెగ్యులర్ స్కేళ్లలో నియమిస్తాం.

**■ విద్యుత్ కార్మికులకు అండ**

రాష్ట్రంలో ఎనలేని సేవలు అందిస్తున్న విద్యుత్తు కార్మికుల ప్రయోజనాలను వైఎస్సార్ కాంగ్రెస్ పరిరక్షిస్తుంది.

**■ ఐకేపీలకు పర్మనెంట్ ఉద్యోగాలు**

ఐకేపీలో హెచ్ఆర్ పాలసీద్వారా పని చేస్తున్న ఏరియా కోఆర్డినేటర్లు, ఏపీఎంలు, అకౌంటెంట్లు, సీసీల ఉద్యోగాలను రిక్రూట్‌మెంట్ నిబంధనలకు లోబడి క్రమబద్ధీకరిస్తాం.

**■ జీతాల పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్**

హెచ్ఆర్ విధానంలో కవర్ కాని బీమా మిత్ర, వీవోయే, క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌ల జీతాలు పెంచుతాం. అదే విధంగా అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలను సానుభూతితో పరిశీలించటంతోపాటు వారి జీతాలను పెంచుతాం. వారు అడుగుతున్నట్లుగా పోస్టు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పై సానుకూలంగా స్పందిస్తాం.



**■ హోంగార్డులు... గోపాలమిత్రల జీతాలు పెంచుతాం**

హోంగార్డులు, గోపాల మిత్ర వంటి ఉద్యోగులకు జీతాలు పెంచుతాం. వారు అడుగుతున్నట్లుగా పోస్టు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పై సానుకూలంగా స్పందిస్తాం. సీనియారిటీ, అర్హతల ప్రాతిపదికన కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగాల భర్తీలో ప్రాధాన్యత ఇస్తాం.

**■ మున్సిపాలిటీలకు ఉపాధి హామీ**

ఉపాధి హామీని మున్సిపాలిటీలకు వర్తింపజేసేలా కేంద్రం మీద ఒత్తిడి తీసుకువస్తాం.

## పరిశుభ్రతకు పెద్దపీట

పల్లెలూ పట్టణాలలోని చెత్తా చెదారాల తొలగింపునకు ప్రాధాన్యం.



ఇందుకు వేరుగా నిధులు కేటాయిస్తాం. పట్టణాలలోని మౌలిక సదుపాయాల అభివృద్ధికి, మురుగునీటి పారుదల నిర్వహణకు... మొక్కల పెంపకం, ఫుట్‌పాత్‌ల నిర్మాణం, విద్యుచ్ఛక్తి పార్కులు మరియు ప్రజా రవాణా వ్యవస్థలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక దృష్టి పెడతాం.

## మైనారిటీలకు హామీ

ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో ముస్లిం మైనారిటీలకు వైయస్ఆర్ కల్పించిన 4 శాతం రిజర్వేషన్లు ఇక ముందు కూడా కొనసాగుతాయి. వక్ఫ్ ఆస్తులకు రక్షణకల్పిస్తాం. చిన్నతరహా వ్యాపారాలు చేసుకునేందుకు ముస్లిం యువతకు ఆర్థిక సహాయం అందించే మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను పటిష్టపరుస్తాం. వారికి సంతృప్త స్థాయిలో(అర్హులందరికీ) గృహ నిర్మాణం చేపడతాం.

**■ అంతిమ సంస్కారాల కోసం...**

హిందూ శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయిస్తాం.

క్రైస్తవ, ముస్లిం మైనారిటీలకు శ్మశానాల స్థలాలు కేటాయిస్తాం.

**■ ధార్మికతకు అండ**

హిందూ దేవాదాయ, ధర్మాదాయ సంస్థల నిర్వహణలో ప్రభుత్వ జోక్యాన్ని క్రమంగా తగ్గించటానికి మేము కట్టుబడి ఉన్నాం. అర్చకులకు, దేవాలయాల సిబ్బందికి పనిచేసేందుకు అనువైన పరిస్థితులను కల్పిస్తాం. ధూప దీప నైవేద్యాలకోసం ఇప్పుడు ఇస్తున్న కనీస మొత్తాన్ని నెలకు రూ.2500 నుంచి రూ.5000కు పెంచుతాం. హిందూ దేవాలయాల విషయంలో, అర్చకుల విషయంలో వైయస్ఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అమలు పరచటానికి కట్టుబడి ఉన్నాం. ధూప, దీప, నైవేద్యాల కోసం ఇచ్చే నిధులను, పదవీ విరమణ చేసిన అర్చకుల పింఛన్‌ను పెంచుతాం.

## మార్గదర్శకులు...

## గాంధీ, అంబేద్కర్, జ్యోతిరావుపూలే

ప్రస్తుతం నెలకొన్న ఘర్షణ వాతావరణంలో జాతిపిత మహాత్మా గాంధీ సందేశాలే వైఎస్ఆర్ కాంగ్రెస్‌కు ఆదర్శం. అవే మమ్మల్ని నడిపిస్తూ, మా మనోభావాలు, ప్రవర్తనను ప్రభావితం చేస్తున్నాయి. 'ఇనిస్టిట్యూట్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్' పేరిట ప్రత్యేక సంస్థను నెలకొల్పి, మహాత్మా గాంధీ, అంబేద్కర్, జ్యోతిరావు పూలే జీవితాలను బోధనాంశాలుగా చేరుస్తాం.

ప్రతి విద్యార్థీ అంతర్జాతీయ స్థాయి పోటీలో నిలిచి, ఉపాధి సంపాదించుకునేలా చేయటమే మా విద్యా విధానం లక్ష్యం.

**■ వయో పరిమితి 40 ఏళ్ళు**

గత నాలుగున్నరేళ్ళుగా రాష్ట్రంలో పరిపాలన స్తంభించి ఏటా రిక్రూట్‌మెంట్ జరగనందున, ప్రభుత్వోద్యోగ నియామకాల వయోపరిమితిని 34 నుంచి 40కి (వన్‌టైమ్)పెంచుతాం. ఎస్సీ ఎస్టీలకు కూడా తదనుగుణంగా వయోపరిమితిని(వన్‌టైమ్) పెంచుతాం. ఏపీపీఎస్సీని సమూలంగా తీర్చి దిద్దుతాం. క్యాలెండర్ ఏర్పాటు ద్వారా ఏటా ఉద్యోగ నియామకాలు, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ చేపడతాం.



# తెలంగాణలో అణువణువునా వైయస్సార్ అభివృద్ధి వీణ

రాష్ట్రం అంటే పల్లె. రాష్ట్రం అంటే రైతు. రాష్ట్రం అంటే సంక్షేమం. రాష్ట్రం అంటే... ఒక మనిషి ఎంతటి మారుమూల పల్లెలో జీవిస్తున్నా అక్కడ సగర్వంగా బతకగలిగే పరిస్థితి ఉండటం. ఇదే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికీ మార్గదర్శకం కావాలి. అన్ని ప్రాంతాలూ కలిసి ఉంటేనే తెలంగాణలో కూడా అందరికీ మేలు జరుగుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ త్రికరణశుద్ధిగా నమ్మింది. తరువాతి పరిణామాల్లో తెలుగువారికి రెండు రాష్ట్రాలు ఏర్పడుతున్నాయి. ఈ జూన్ -2న తెలంగాణ రాష్ట్రం అవతరించబోతోంది. వందలకొద్దీ సామాజిక వర్గాలు, వేలకొద్దీ ఆకాంక్షలు, కోట్ల ప్రజల సంక్షేమం, అభివృద్ధి అజెండాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ఈ ఎన్నికల మేనిఫెస్టోను తెలంగాణ ప్రజల ముందుంచుతోంది.

మా హయాంలో తెలంగాణకు మేలు చేశాం- అని గర్వంగా చెప్పుకోగల చరిత్రగల ఏకైక నాయకుడు ఆ మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి. ఆయన ఆశయ సాధన కోసం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ఇక్కడి తెలుగువారి అభివృద్ధి కోసం అంకితమౌతోంది.

1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరవాత... ఈ రోజు వరకు తెలంగాణలోగానీ, సీమాంధ్రలోగానీ వైఎస్‌గారికి మించి మనిషి మనిషికి, గ్రామ గ్రామానికి, ప్రతి ఒక్క కుటుంబానికి, ప్రత్యేకించి రైతుకు మేలు చేసిన మరొక్క ముఖ్యమంత్రి రాష్ట్ర చరిత్రలోనే ఎవరూ లేరు. ప్రపంచం అంతా లిబరలైజేషన్, గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్(ఎల్.పి.జి.) అనే మంత్రాన్ని జపిస్తోందంటూ ప్రభుత్వ రంగ సంస్థల్ని మూసి, ప్రభుత్వోద్యోగాలను తీసి, పల్లెల్ని శ్మశానాలుగా చేసి, రాష్ట్ర రాజధానిలోని గవర్నమెంటు సంస్థలకు చెందిన వేల కొద్దీ ఎకరాలను అన్యాక్రాంతం చేసి, మెట్ట రైతు సేద్యం చేయటానికి కరెంటు ఉచితంగా ఇవ్వాలంటే గేలి చేసి, పన్నులు పెంచి, కరెంటు-ఆర్టీసీ చార్జీల భారం మోపటాన్ని ఏటేటా తంతుగా మార్చి, కాదన్న రైతన్నలమీద బషీర్‌బాగ్‌లో జలియన్‌వాలాబాగ్ జరిపించి... రక్తాన్ని ఏరులుగా పారించి, తొమ్మిదేళ్ళలోనే 15,000 రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఎగతాళి చేసి... కరెంటు బకాయిలు కట్టని రైతుల విచారణ కోసం ప్రత్యేక కోర్టులు, ప్రత్యేక పోలీస్ స్టేషన్లు పెట్టి... మహబూబ్‌నగర్ జిల్లామొదలు, మొత్తంగా తెలంగాణ నుంచి రైతులు ఇళ్ళు వదిలి కూలి కోసం... ముంబాయి రైలులో జనరల్ బోగీలో చోటు కోసం వేలాడిగా ప్లాట్‌ఫారాలమీదే రోజులకొద్దీ పడిగాపులు పడి.... గ్రామీణ ప్రాంతాల్లో కళాకారులు చచ్చారో బతికారో చూసే దిక్కు లేకుండా... గ్రామాలు ఖాళీ అయ్యి మగాడు లేని పల్లెలు వందల కొద్దీ ఏర్పడుతున్నా చెలించని రాక్షస పాలన ఈ రాష్ట్రాన్ని 1995-2004లో ఎలా శ్మశానంగా మార్చిందో ఈ తరానికి తెలియకపోవచ్చు. కానీ అదో భయానక చరిత్ర. ఆ చరిత్రనుంచి ప్రతి మనిషిని, ప్రతి పల్లెను, ప్రతి పేదను, ప్రతి జిల్లాలో మారు మూలల్లో గడపగడపలోనూ మళ్ళీ జీవం తీసుకువచ్చిన మహా నాయకుడు వైఎస్సార్. తెలంగాణలో నీటి కోసం, తెలంగాణ రైతుకు ఉచిత కరెంటు కోసం, తెలంగాణ పల్లెకు జీవం పోయటం కోసం, తెలంగాణ నుంచి లక్షల సంఖ్యలో రాష్ట్రం విడిచి వెళ్ళిపోయిన రైతులూ కూలీలూ వారి గ్రామాలకు తిరిగి రావటం కోసం, ఇక్కడి ప్రజల విద్య కోసం, వైద్యం కోసం, కూడు కోసం, గూడు కోసం... అయిదేళ్ళ మూడు నెలల పాలనలో ఒక నిశ్శబ్ద విప్లవం తీసుకువచ్చిన మహాసేనాని వైఎస్సార్.

తొమ్మిదేళ్ళ చంద్రబాబు పరిపాలనలో తెలంగాణలో పల్లెలు వేరే రాష్ట్రాలకు వలసపోతే... అయిదేళ్ళ వైఎస్సార్‌గారి పాలనలో ఆ వలస వెళ్ళిన వారు మళ్ళీ మన రాష్ట్రానికి తిరిగివచ్చారు. చంద్రబాబు పాలనలో రైతులు కూలీలుగా మారితే... ఆత్మహత్యలు చేసుకుంటే.... వైఎస్‌గారి పాలనలో ఆ రైతులు మళ్ళీ తలెత్తుకుని గర్వంగా నిలబడేలా ఉచిత విద్యుత్తు, కరెంటు బకాయిల మాఫీ, ప్రాజెక్టుల నిర్మాణం, రైతుల రుణాల రద్దు.... ప్రతి జిల్లాకూ ఓ విశ్వ విద్యాలయం... గ్రామీణుల కోసం ట్రిపుల్ ఐటీలు, 104, 108, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, వికలాంగులు-వితంతువులు-వృద్ధుల పింఛన్ల వంటివి ఎన్నో ఉపయోగపడ్డాయి. కాబట్టే తెలంగాణ ఆ అయిదేళ్ళలో అభివృద్ధి చెందినంతగా మరే ముఖ్యమంత్రి కాలంలోనూ అభివృద్ధి చెందలేదు.

తెలంగాణ మెడలో హారంలాంటి ప్రాణహిత, చేవెళ్ళ నిర్మాణానికి చంద్రబాబుకు కనీసం ఆలోచన రాలేదు. ఏడు జిల్లాల్లో ఈ పథకం ప్రజల జీవితాల్నే మార్చివేస్తుంది. వైఎస్‌గారు జీవించి ఉంటే ఆ ప్రాజెక్టు అనుమతుల దశలు దాటి నిర్మాణ దశకు చేరుకుని ఉండేది.

రాష్ట్ర వ్యాప్తంగా 28 లక్షల వ్యవసాయ పంపు సెట్లలో 17 లక్షలు తెలంగాణలోనే ఉన్నాయి. వాటన్నింటికీ ఉచిత విద్యుత్తు సరఫరా అవుతోందంటే అది కేవలం వైఎస్ఆర్‌గారి పట్టుదల వల్లే. వైఎస్‌గారు అధికారంలోకి రాగానే అప్పటివరకు ఉన్న కరెంటు బకాయిలు 1400 కోట్లను రద్దు చేశారు. అందులో సింహభాగం కూడా తెలంగాణ రైతులకు లభించింది. వైఎస్‌గారు అధికారంలోకి రాగానే... అప్పటివరకు ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు రూ.1.5 లక్షలు నష్ట పరిహారంగా చెల్లించటమే కాకుండా... రాష్ట్రంలోని 16 జిల్లాలకు రూ.17,000 కోట్ల రూపాయల ప్యాకేజీ ఇవ్వటం జరిగింది. దీన్నే విదర్భ ప్యాకేజీ అనేవారు. అలాగే బీటీ పత్తి విత్తనాలను మార్కెట్‌లో రూ.1800కు అమ్ముతున్న కాలంలో వాటి ధరను కంపెనీల మెడలు వంచి రూ.650కి తగ్గించే ఏర్పాటు చేశారు. దీనివల్ల అత్యధికంగా లాభం పొందినది తెలంగాణలో ఉన్న రైతులు కూడా. తెలంగాణలోని



సిరిసిల్ల నేత కార్మికుడు కోలుకున్నాడంటే అది వైఎస్‌గారు వారికి ఇచ్చిన ప్యాకేజీ చలవ మాత్రమే.

అలాగే రేషన్ కార్డుల జారీలోగానీ, రెండు రూపాయల బియ్యం అందరికీ ఇవ్వటంలోగానీ, పింఛన్లను శాచురేషన్‌లో మంజూరు చేయటంలోగానీ, రుణాల రద్దు పరిధిలోకి రాని రైతులను కూడా ఆదుకోవటంలోగానీ, సూక్ష్మ సేద్యం మీద సబ్సిడీలివ్వటంలోగానీ, పక్కా ఇళ్ళ నిర్మాణంలోగానీ వైఎస్‌గారి పాలన రాష్ట్రం మొత్తంలో భాగంగా తెలంగాణకు ఓ సువర్ణ యుగం.

జిల్లాకో విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలన్న నిర్ణయంలో భాగంగా వైఎస్‌గారే నల్గొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్‌లలో విశ్వ విద్యాలయాలు నెలకొల్పారు. అలాగే... ఆదిలాబాద్ జిల్లా బాసరలో ట్రిపుల్ ఐటీ, మెదక్ జిల్లా కందిలో



దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు

ఐఐటీని ఏర్పాటు చేసింది చంద్రబాబు చక్రం తిప్పటం వల్ల కాదు... వైఎస్ఆర్‌గారు ఒత్తిడి తీసుకురావటం వల్ల మాత్రమే. అలాగే దేశంలో తొలిసారిగా మౌలానా అజాద్ ఉర్దూ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో ఏర్పాటు అయ్యింది. నిమ్స్ విశ్వవిద్యాలయం బీబీ నగర్ దగ్గర వచ్చింది. వరంగల్‌కు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వచ్చింది. ఆదిలాబాద్‌కు వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల వచ్చాయి. వరంగల్‌కు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వచ్చింది. జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీ, ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏర్పాటూ వైఎస్‌గారి హయాంలోనే జరిగింది. దేశంలోనే తొలిసారిగా గిరిజనులకు దాదాపు 13 లక్షల ఎకరాల భూమిని పట్టాలిచ్చి పంపిణీ చేసింది, ఆ కార్యక్రమాన్ని ఖమ్మంలో ప్రారంభించినది రాజశేఖరరెడ్డిగారు మాత్రమే.

ఒక నాయకుడు ప్రజల కోసం ఒక పథకాన్ని అమల్లో పెడితే. దాన్ని ముట్టుకునేందుకు భవిష్యత్తులో ఏ ప్రభుత్వం అయినా భయపడేలా ఉండాలి. అది వజ్రంలా, కాపాడే రక్షణ కవచంలా ఉండాలి. అది ఒక ఉచిత విద్యుత్తులా ఉండాలి. అది ఒక 108లా ఉండాలి. అది ఒక 104లా ఉండాలి. అది ఒక ఆరోగ్యశ్రీలా ఉండాలి. అది ఒక ఫీజు రీయింబర్స్‌మెంటులా ఉండాలి. అది ఆదివాసీ సోదరులకు, ఎస్సీలకు భరోసా ఇచ్చే పట్టాల పంపిణీలా ఉండాలి. ఆ పథకాలను ముట్టుకుంటే ఆ పంట పొలాలనుంచి విప్లవం వస్తుంది. ఆ ఉచిత విద్యుత్తుకు సంబంధించి ఈ ప్రాంతంలో 18 లక్షల పంపు సెట్లకు ఉచితంగా కరెంటు రాకపోతే విప్లవం పుడుతుంది. ఒక 104, ఒక 108... ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంటు ఇలా దేన్ని కదిలించాలని చూసినా... ప్రతి ఇంటి నుంచి ఒక విప్లవం పుడుతుంది.

## చంద్రబాబు పాలన తెలంగాణాకు ఓ పీడకల

చంద్రబాబు 9 ఏళ్ళ పాలనలో తెలంగాణ పల్లెలన్నీ కన్నీరు పెట్టాయి. పంటలు పండక.. తిండి లేక, కూలీ చేద్దామన్నా పనులు లేని దారుణ పరిస్థితులు ఉండేవి. ఉన్న ఊర్లో బతుకు దెరువు లేక బతుకు జీవుడా.. అంటూ పల్లె ప్రజలు పొట్ట చేతపట్టుకుని పిల్లాజెల్లలతో ముంబై, ఇతర నగరాలకు వలసలు వెళ్ళారు. కొంతమందైతే సప్త సముద్రాలూ దాటి.. దుబాయ్ లాంటి గల్ఫ్ దేశాలకూ వెళ్ళారు. ఎందుకంటే చంద్రబాబు పాలనలో తాగటానికి నీరు ఉండేది కాదు. పైర్లకు సాగు నీరు లేదు. వ్యవసాయ బోర్లకు కరెంటు ఉండేది కాదు. ఆ పరిస్థితుల్లో కూడా కరెంటు చార్జీల పేరుతో రైతులను, ప్రజలను పీల్చి పిప్పి చేశారు చంద్రబాబు నాయుడు. క రువు వచ్చి- తింటానికే తిండి లేని దయనీయ పరిస్థితుల్లో రైతులు ఉంటే-వ్యవసాయ బోర్లకు విద్యుత్ బిల్లులు చెల్లించమంటూ ప్రత్యేక పోలీస్ స్టేషనలు ఏర్పాటుచేసి మరీ పోలీసులతో వత్తిళ్ళు చేయించారు చంద్రబాబు. రాష్ట్రవ్యాప్తంగా 14వేల మంది రైతులపై కేసులు పెట్టించారు. దీనికోసం ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెట్టించారు. బిల్లులు చెల్లించకపోతే- పోలీసులు గ్రామాలకు వచ్చి.. రైతుల ఇళ్ళల్లో చెంబూ, తపాళాలు కూడా తీసుకుపోయారు. ఆ అవమానం భరించలేక వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. తెలంగాణా పల్లెల్లోనే ఈ దారుణాలు ఎక్కువగా జరిగాయి.

వైఎస్సార్‌గారు ఏనాడూ రాయలసీమ నాయకుడు అనిపించుకోలేదు. ఆయన ఇంటింటి మనిషిగా పరిపాలన చేశారు కాబట్టే వైఎస్సార్‌గారి హఠాన్మరణంతో ఎక్కువగా తెలంగాణ బిడ్డలే ఇక జీవించలేం అంటూ గుండె ఆగి మరణించారు. తెలంగాణ ప్రాంతం ఇవాళ ఎంతోకొంత అభివృద్ధి చెందింది అంటే అది రాజశేఖరరెడ్డిగారు అధికారంలోకి వచ్చాకే జరిగింది. అన్నివిధాలా వెనుకబడిపోయిన తెలంగాణ ప్రజల కష్టాలు, కన్నీళ్ళను దగ్గరగా చూడబట్టే- రాజశేఖరరెడ్డిగారు అధికారం చేపట్టగానే వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టారు. అందులో భాగంగా చేపట్టినవే రైతు రుణాల మాఫీకానీ, రైతు విద్యుత్ బకాయిల మాఫీకానీ, వ్యవసాయానికి 7 గంటల ఉచిత విద్యుత్‌కానీ, జలయజ్ఞం పథకం కానీ ఆయన ఆలోచనలే.



## జలయజ్ఞం..

జలయజ్ఞం పూర్తి అయితే- అత్యధికంగా మేలు జరిగేది తెలంగాణ ప్రాంతానికే. కోటి ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే మహా సంకల్పంతో రాజశేఖరరెడ్డిగారు జలయజ్ఞం ప్రారంభించారు. మొత్తం 86 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. అందులో సగం ప్రాజెక్టులు తెలంగాణాలోనే ఉన్నాయి. కొన్నేళ్ళుగా తెలంగాణ ప్రాంత ప్రజలు కలలు కంటున్న ప్రాణహిత- చేవెళ్ళ, ఎల్లంపల్లి, దేవాదుల, అలిసాగర్, శ్రీరాంసాగర్, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా ఎత్తిపోతల పథకాలతోపాటు మరెన్నో ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి నడు కట్టిన మహానేత రాజశేఖరరెడ్డిగారు. ఆయన బతికున్నప్పుడు ప్రాజెక్టుల పనులు చకాచకా జరిగాయి. పోలవరం, ప్రాణహిత- చేవెళ్ళ పథకాలకు కేంద్రం నుంచి అనుమతులు కూడా సంపాదించారు. కానీ, ఆయన మరణం తర్వాత ప్రాజెక్టులను పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి ఇప్పటి పాలకుల్లో లోపించడం వల్లే ఏ ప్రాజెక్టు ముందుకు సాగడం లేదు.

### వ్యవసాయ మోటార్లకు కరెంటు బకాయిలు మాఫీ..

రాష్ట్రవ్యాప్తంగా 28 లక్షల వ్యవసాయ పంపు సెట్లు ఉంటే- అందులో 17 లక్షలు తెలంగాణ జిల్లాల్లో ఉన్నాయి. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగానే- ఒక్క కలం పోటుతో రైతులపై ఉన్న రూ. 1,259 కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలను రద్దు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల మంది రైతులపై ఉన్న రూ. 12 వేల కోట్ల రూపాయల రైతుల రుణాలను రద్దు చేశారు. మరో 32 లక్షల మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వమే రూ. 5,000 ప్రోత్సాహక రాయితీ కల్పించింది. రైతులకు 7 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చే ఫైలుపై తొలి సంతకం చేశారు. ఈ మూడు నిర్ణయాల వల్ల తెలంగాణ ప్రజలు అప్పుల ఊబిలో నుంచి బయట పడగలిగారు. ఆత్మహత్యలు ఆగాయి. వలసలు ఆగాయి. రైతు తలెత్తుకుని నిలబడగలిగాడు.

రాజశేఖరరెడ్డిగారు తన ఐదున్నరేళ్ళ పాలనలో ప్రజలపై ఒక్క రూపాయి కూడా పన్ను వేయకుండా, చార్జీలు పెంచకుండా, ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజు రీయింబర్స్‌మెంట్, లక్షల మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు, పెన్షన్లు ఇచ్చారు. అందుకే రాజశేఖరరెడ్డిగారు ఇవాళ ఆ ప్రాంతం ఈ ప్రాంతం అని తేడా లేకుండా ప్రజలందరి గుండెల్లో దేవుడుగా నిలిచాడు.

అభివృద్ధి, సంక్షేమం... ఈ రెండూ వైఎస్సార్ కాంగ్రెస్‌కు రెండు కళ్ళు. వైఎస్సార్ పథకాలు జీవికను, జీవనాన్ని ఇచ్చేవి. రైతును బతికించేవి. ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు అయినా పల్లెకు, రైతుకు, పేదకు, ఈ సమాజంలోని సహస్ర సామాజిక వర్గాల అస్తిత్వానికి, ఔన్నత్యానికి అవసరమైనవి.

మిగతా పార్టీలకు, వైఎస్సార్‌కు మధ్య అనేక తేడాలున్నాయి. తెలంగాణ ఎన్నికల బరిలో ఉన్న ఏ ఒక్క రాజకీయ పార్టీ అయినా... ఒక చిటికెల పందిరి వేస్తోంది. ఒక పగటి కలల సౌధాన్ని చూపెడుతోంది. తెలుగుదేశం పార్టీ అయినా, కాంగ్రెస్ పార్టీ అయినా... తమ పాలనలో తెలంగాణ బాగుపడిందన్న నినాదంతో ప్రజల ముందుకు రావటానికి సిద్ధంగా లేవు. టీఆర్ఎస్, బీజేపీలకు పరిపాలన చరిత్ర లేదు. ప్రజలకు మేలు చేశాం... ఇంటింటికీ, ప్రతి జిల్లాకు మేలు చేశాం... మొత్తం తెలంగాణ వైఎస్సార్ హయాంలో అభివృద్ధి చెందినంతగా మరెవరి పాలనలోనూ అభివృద్ధి చెందలేదన్నది ప్రజలందరికీ తెలిసిన నిజం.

***అభివృద్ధిని చూపి ఓటు అడుగుతున్నాం.***
***ప్రజలకు, పల్లెలకు మేలు చేసిన చరిత్రతో ఓటు అడుగుతున్నాం.***
***ఒక హక్కుగా ఓటు అడుగుతున్నాం.***
***ఒక బాధ్యతగా ఓటు అడుగుతున్నాం.***
***ఇది మీ కుటుంబంలోని ప్రతి ఒక్కరి జీవితాన్నీ మంచిగా***
***మలచిన పార్టీగా అడుగుతున్న ఓటు.***
***వైఎస్సార్ కాంగ్రెస్ గెలుపు... మీ ఇంట ప్రతి ఒక్కరి***
***భవితకు, తెలంగాణలో మరో చరిత్రకు మేలి మలుపు!***

## భారతదేశ 29వ రాష్ట్రంగా తెలంగాణ

భారత పార్లమెంట్ దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణను ఏర్పరచింది. కొత్త రాష్ట్రం భౌగోళికంగా 1.15 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో 3.52 కోట్ల జనాభాను కలిగి ఉంటుంది.

ఒకనాటి హైదరాబాద్ సంస్థానంలో భాగమైన తెలంగాణ మానవాభివృద్ధి సూచికల్లో 1956 నాటికి దేశంలోనే అత్యంత కనిష్టంగా ఉండేది. వ్యవసాయం విషయంలో నిజాంసాగర్ తప్ప వేరే ఎలాంటి ఇరిగేషన్ ప్రాజెక్ట్ లేకపోవడంతో అది చాలా వెనుకబడి ఉండేది. అయితే గడచిన 57 ఏళ్ళ కాలంలో తెలంగాణ వ్యవసాయంతో సహా అనేక రంగాలలో ముందుకు దూసుకు వెళ్ళింది. 2008-09లో తెలంగాణా ప్రాంతం 82 లక్షల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడిని సాధించింది. అంటే రాష్ట్రం మొత్తం మీద వచ్చే దిగుబడిలో 40 శాతం తెలంగాణ వాటా ఉందంటే అది శ్రీ వైఎస్ రాజశేఖర రెడ్డి పాలనా కాలంలో అమలు చేసిన ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం ఘనతే. ఇదే 1956-57 మధ్య కాలంలో మొత్తం రాష్ట్ర ఆహార దిగుబడిలో తెలంగాణ ప్రాంతం వాటా కేవలం 20 శాతం మాత్రమే ఉంది. రాష్ట్రంలోని మొత్తం పత్తి దిగుబడులలో 74 శాతం తెలంగాణా నుంచే ఉంది. అలాగే మాంసం, పౌల్ట్రీ వ్యాపారంలో అగ్రస్థానం కూడా తెలంగాణాదే.



స్వాతంత్ర్యం అనంతరం కేంద్ర ప్రభుత్వం 1990 దశకం మధ్య కాలం వరకు దేశ ఆర్థిక పురోగతికి చోదకశక్తిగా ప్రభుత్వ రంగ సంస్థలనే వినియోగించింది. మిగిలిన రాష్ట్రాలలో పారిశ్రామిక అభివృద్ధి ఆయా రాష్ట్రాలంతటా విస్తరించగా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే అది

హైదరాబాద్ దాని పరిసర ప్రాంతాలలోనే కేంద్రీకృతమైంది. రాష్ట్రంలోని మొత్తం పెట్టుబడులలో 90 శాతం హైదరాబాద్‌కే తరలి వచ్చాయి. అలాంటి వాటిలో హెచ్ఎంటీ, బీడీఎల్, ఐడీపీఎల్, ఈసీఐఎల్, బీఈఎల్, మిధానీ, ఎన్ఎఫ్‌సీ, ఎన్ఎండీసీ, హెచ్‌సీఎల్ మొదలైనవి ఉన్నాయి. వీటికి తోడు పౌర, రక్షణ రంగానికి చెందిన ఎన్ఆర్ఎస్ఏ, ఎన్‌జీఆర్ఐ, ఎన్ఎఫ్‌డీబీ, డిఎంఆర్ఎల్, డీఆర్‌డిఎల్, డీఎల్ఆర్ఎల్, సీసీఎంబీ, ఐఐసీటీ వంటి పరిశోధనా సంస్థలు సైతం హైదరాబాద్‌లోనే కొలువుదీరాయి. దీని ఫలితంగా అనుబంధ పరిశ్రమలన్నీ హైదరాబాద్ చుట్టుపక్కలే కేంద్రీకృతం అయ్యాయి. ఇప్పుడు వీటిలోని కొన్ని ప్రైవేట్ రంగ పరిశ్రమలు అంతర్జాతీయ స్థాయికి చేరుకుని బహుళజాతి సంస్థలకు దీటుగా తయారయ్యాయి. హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో అంతర్భాగం కావడంతో ప్రభుత్వ రంగంలోని అన్ని మాన్యుఫాక్చరింగ్ విభాగాలతోపాటు పౌర, రక్షణ శాఖ ఆధ్వర్యంలోని పరిశోధనా సంస్థలు, ప్రైవేట్ రంగంలోని భారీ మాన్యుఫాక్చరింగ్ విభాగాలు తెలంగాణ రాష్ట్రం పరిధిలోకి వచ్చాయి. అలాగే రాష్ట్రంలోని సాఫ్ట్‌వేర్ వ్యాపారం అంతా కూడా హైదరాబాద్‌లోనే ఉన్నందున అది కూడా తెలంగాణా రాష్ట్రానికే చెందుతుంది. ఇవి కాకుండా ప్రతిష్టాత్మక విద్యా సంస్థలైన ఐఐటీ, ఐఎస్‌బీ, ట్రిపుల్ ఐటీ, ఐఐఎఫ్‌టీ, నల్సార్, సెంట్రల్ యూనివర్శిటీ, బిట్స్, టీఐఎస్ఎస్, టీఐఎఫ్ఆర్‌లతోపాటు హెల్త్ కేర్ సంస్థలు కూడా ఇక్కడే ఉన్నాయి. ఒక ఏడాదిలో భారత దేశం మొత్తం మీద అత్యధిక చలన చిత్రాలను నిర్మించే తెలుగు చిత్ర పరిశ్రమ సైతం తెలంగాణ రాష్ట్రంలోనే ఉంది.

2004-05 నుంచి 2011-2012 మధ్య తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన వృద్ధి రేటును లెక్కగడితే రాష్ట్ర వృద్ధి రేటు మొత్తం 9 శాతం ఉండగా అందులో తెలంగాణ రాష్ట్రం సగటు వార్షిక వృద్ధి రేటు 11.21 శాతం, అదే కాలానికి అవశేష రాష్ట్రం వార్షిక వృద్ధి రేటు కేవలం 7.54 శాతం మాత్రమే ఉంది. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతాలలో ఒకటిగా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఆర్థిక రంగంలోని అన్ని విభాగాలలోను గణనీయమైన పురోగతిని సాధించడమేగాక, అత్యధిక రెవెన్యూ వసూళ్ళను సైతం నమోదు చేసింది.

ఇప్పుడు జరగాల్సిందల్లా అభివృద్ధిని అన్ని అన్ని జిల్లాలకు విస్తరించడం. మానవ అభివృద్ధి సూచికల విషయంలో రాష్ట్రం ఇంకా జాతీయ సగటు కంటే వెనుకబడే ఉంది. అందువల మొదటగా దీనిని మెరుగుపరచడంపైనే మేము దృష్టిని సారించాలనుకుంటున్నాము. మానవాభివృద్ధి సూచికలలో ప్రధాన భూమిక పోషించే అక్షరాస్యతనే మొదటి ప్రాధాన్యంగా తీసుకోవాలి. రాబోయే 10 ఏళ్ళ కాలంలో అక్షరాస్యత రేటును 99 శాతానికి పెంచేందుకు ఉద్యమంలా ఒక కార్యక్రమం చేపట్టాలని మేము ప్రతిపాదిస్తున్నాం. ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఉన్న గిరిజనులు సాంప్రదాయకంగా మన విద్యా వ్యవస్థకు దూరంగా ఉంటూ వస్తున్నందున ఈ కార్యక్రమం చాలా కష్టసాధ్యమైన పనే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో నివసిస్తున్న గిరిజనుల విద్యా, ఆరోగ్యంపై దృష్టిని నిలిపేలా ఐటీడీఏ వ్యవస్థను పటిష్టం చేయాలి. ఈ ప్రాంతంలో కేవలం గిరిజనుల అవసరాల కోసం మందులు, వైద్యులు, పారా మెడికల్ సిబ్బందితో కూడిన 20 మొబైల్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆందోళన కలిగించే మరో అంశం ఏమిటంటే ఎస్సీ మహిళలు. పురుషులలో నెలకొన్న అతి తక్కువ అక్షరాస్యత స్థాయి. బడి మానేసే పిల్లల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు వైఎస్ఆర్ అమ్మ ఒడి పథకాన్ని సమర్థమంతంగా అమలు చేయాలి. వీటికి తోడుగా స్కూళ్ళు, హాస్టళ్ళలో సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల వ్యవస్థను, గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలల వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి. ప్రతి రెవెన్యూ డివిజన్‌లోను నవోదయ స్కూళ్ళు, కేంద్రీయ విద్యాలయాల ప్రమాణాలు కలిగిన ఇంగ్లీషు మీడియం స్కూళ్ళను ప్రారంభించాలని ప్రతిపాదిస్తున్నాము. ప్రతి జిల్లా కేంద్రంలోను పారిశ్రామిక, వృత్తి విద్యా కేంద్రాలను ప్రారంభిస్తాం. రాష్ట్రంలో హార్టీకల్చర్, పశు సంవర్ధక రంగాలను అభివృద్ధి పరచడానికి అపరిమితమైన అవకాశాలు ఉన్నాయి. తెలంగాణ ప్రాంతంలో పశువుల కృత్రిమగర్భోత్పత్తి, పశు గణాభివృద్ధి చాలా తక్కువగా ఉంది. అందువలన పశువుల ఆరోగ్య సంరక్షణ కోసం ముఖ్యంగా పాడి ఆవుల కోసం మందులతో పాటు ఎక్కువ సంఖ్యలో మొబైల్ వెటర్నరీ క్లినిక్‌లు ప్రారంభించాలని మేము ప్రతిపాదిస్తున్నాం. ప్రధానమైన ఈ రంగాలన్నింటిపైనా దృష్టిని సారించాలని మేము ప్రతిపాదిస్తున్నాం. పోర్టుతో అనుసంధానం కోసం హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు పారిశ్రామిక కారిడార్‌ను ప్రారంభించాలని మేము ప్రతిపాదిస్తున్నాము.

## విభజన బిల్లులో ఇచ్చిన హామీలు...

1. రెండు రాష్ట్రాలలోను పారిశ్రామికీకరణ, ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించేందుకు కొత్తగా ఏర్పడుతున్న రెండు రాష్ట్రాలకు టాక్స్ ప్రోత్సాహకాలతోపాటు తగినంత ఆర్థిక సాయం అందించే చర్యలను తీసుకోవాలి. ఈ ప్రోత్సాహకాలు ఇతర రాష్ట్రాలలో ఇప్పటికే అమలులో ఉన్న ప్రోత్సాహకాల తరహాలో ఉండాలి.
2. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వేర్వేరుగా రెండు గిరిజన యూనివర్శిటీలను ఏర్పాటు చేయాలి.
3. తెలంగాణ రాష్ట్రంలో ఒక హార్టీకల్చర్ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలి.



4. బొగ్గుకు సంబంధించిన అవసరమైన లింకేజీలు ఏర్పాటు చేసిన పిమ్మట ఎన్టీపీసీ 4000 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఒక విద్యుత్ ఉత్పాదక కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్రంలో నెలకొల్పాలి. తెలంగాణా రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలన్నింటినీ అనుసంధానం చేసే రోడ్డు నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని ఎన్‌హెచ్ఏఐ చేపట్టాలి.

5. రాష్ట్ర ఆవిర్భావ దినం నుంచి ఆరు మాసాలలోగా ఖమ్మం జిల్లాలో ఒక సమీకృత ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పడానికి గల అవకాశాలను సెయిల్ పరిశీలించాలి.

6. రాష్ట్ర ఆవిర్భావ దినం నుంచి ఆరు మాసాలలోగా తెలంగాణ రాష్ట్రంలో రైల్ మార్గాల విస్తరణ, రైల్ కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు గల అవకాశాలను భారతీయ రైల్వే వారు పరిశీలించి తక్షణమే ఒక నిర్ణయం ప్రకటించాలి.

7. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొత్త రాజధాని నుంచి హైదరాబాద్‌కు, తెలంగాణ లోని ముఖ్యనగరాలకు అనుసంధానం అయ్యేలా రాపిడ్ రైల్, రోడ్డు కనెక్టివిటీని ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి.

తెలంగాణ రాష్ట్రంలో వెనకబడిన కులాలకు చెందిన చేతి వృత్తి పనివారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. అయితే తమ ఉత్పత్తులకు సరైన మార్కెట్ లేక వారంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరి బ్యాంక్‌ల నుంచి రుణాలు కూడా సక్రమంగా అందవు. కాబట్టి వారికి తగినంతగా బ్యాంక్ రుణాలను అందుబాటులోకి తీసుకురావడం, వారి నైపుణ్యాలను పెంచుకోవడానికి తగిన వసతులు కల్పించడం, వారు ఉత్పత్తి చేసే వస్తువులకు మార్కెట్ సౌకర్యం కల్పించడం చాలా అవసరం. తోలు వృత్తిపై ఆధారపడే పనివారి అవసరాలు తీర్చేందుకు లిడ్‌క్యాప్‌ను తగినంతగా పునరుద్ధరించాలి. వారికి శిక్షణ, రుణాలు, ఉత్పాదనలకు మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించాలి. రాష్ట్రంలో లిడ్‌క్యాప్‌కు అనేక ప్రదేశాలలో స్థిరాస్తులు ఉన్నాయి. వాటన్నింటినీ తగినరీతిలో పరిరక్షించాలి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో క్లస్టర్లను ఏర్పటు చేయాలి. దేశంలోని మాన్యుఫాక్చరింగ్ రంగంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎస్ఎంఈ) అత్యంత ప్రధాన భూమిక పోషిస్తాయి. అత్యధిక మందికి ఉపాధి కల్పించే రంగాలలో మాన్యుఫాక్చరింగ్ రంగం ఒకటి. అలాంటి ఈ రంగం తీవ్రంగా పెరిగిపోయిన విద్యుత్ చార్జీలు, ప్రకటిత, అప్రకటిత విద్యుత్ కోతలతో దారుణంగా నష్టపోయింది. ఈ రంగం ఆర్థికంగా లాభసాటిగా మారేందుకు దీనికి ఆర్థిక ప్రోత్సాహక ప్యాకేజీని అందించాలని మేము ప్రతిపాదిస్తున్నాము.

విద్యుత్ రంగానికి సంబంధించి చిన్నపాటి జల విద్యుత్ కేంద్రాలు, విండ్ మిల్స్, సోలార్ ఫోటోవోల్టిక్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుబాటు రేట్లకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడం రాష్ట్రం శీఘ్ర గతిన ఆర్థికాభివృద్ధి సాధించడానికి కీలకం అవుతుంది. కరీంనగర్‌లో తలపెట్టిన 700 మెగావాట్ల గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాన్ని, శంకరపల్లిలో తలపెట్టిన 1000 మెగావాట్ల గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాన్ని, 800 మెగావాట్ల కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ఫేజ్ 2, ఆదిలాబాద్‌లోని 1200 మెగావాట్ల సింగరేణి పవర్ ప్రాజెక్ట్‌తోపాటు ఎన్టీపీసీ తలపెట్టిన 4000 మెగావాట్ల సూపర్ థర్మల్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తి చేయిస్తాం.



తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి అద్భుతమైన అవకాశం ఉంది. నాగార్జునసాగర్‌లోని బుద్ధవరం ప్రాజెక్ట్, చార్మినార్ ప్రాంతం, కుతుబ్ షాహీ సమాధులు, కాకతీయ హెరిటేజ్ సర్క్యూట్‌లను సుందరమైన పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దవచ్చు. ఇవిగాక, యాదగిరిగుట్ట, కొలనుపాకలోని జైన్ మందిరం,


పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే..

వేములవాడ, ధర్మపురి, కొండగట్టు కాళేశ్వరం, అలంపురం, పాకాల, రామప్ప, వెయ్యి స్తంభాల గుడి, భద్రకాళి దేవాలయాలు, ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరగా వర్ధిల్లుతున్న మేడారం వంటి పర్యాటకులను పెద్ద సంఖ్యలో ఆకర్షించగల అనేక ప్రాచీన దేవాలయాలు తెలంగాణలో ఉన్నాయి. వాటిని అభివృద్ధిపరుస్తాం.

ఆర్థిక కార్యకలాపాలన్నింటినీ ఒకే చోట కేంద్రీకృతం చేయడం వలన ఏర్పడే అనర్థాలు ఎలాంటివో మనం గతంలో చేసిన తప్పుల నుంచి నేర్చుకుని ఆర్థిక కార్యకలాపాలను అన్ని జిల్లాలకు విస్తరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అందుకు ప్రతి జిల్లాలోను అవసరమైన సామాజిక, ఆర్థిక మౌలిక వసతులను కల్పించడం జరుగుతుంది.

ఆ విధంగా ఇంజనీర్లు, ఐటి ప్రొఫెషనల్స్, టెక్నీషియన్లకు పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పనకు




# రాజన్న శ్వాస - రేపటి ఆశ



సాధ్యమవుతుంది. రాష్ట్రంలో ఎలాంటి ప్రభుత్వపరంగా ఎలాంటి ఇబ్బందులు, అవినీతి రహితమైన పెట్టుబడి వాతావారణం సృష్టిస్తామని మేము హామీ ఇస్తున్నాం.

## జలయజ్ఞం

అందుబాటులోకి వచ్చిన ప్రతి నీటి బిందువును ఒడిసి పట్టుకుని వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తూనే రాష్ట్ర ప్రజలందరికీ తాగునీటి సౌకర్యం కల్పించాలని కలలు గన్న ఆ మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి తలపెట్టిన మహాయజ్ఞమే జలయజ్ఞం. రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలోను పెద్ద సంఖ్యలో ప్రాజెక్టులు ప్రారంభించారు. 2010 గవర్నర్ ప్రసంగంలో జలయజ్ఞంపై చేసిన ప్రస్తావన ఇలా ఉంది. ' 2004-05 నుంచి 2008-09 మధ్య 19.96 లక్షల కొత్త ఆయకట్ట సృష్టించగా, 3.08 లక్షల ఎకరాల మేర ఆయకట్టును స్థిరీకరించడం జరిగింది'. దురదృష్టవశాత్తు ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఈ రంగం ప్రాధాన్యతను ఎంతగా విస్మరించాయంటే గడచిన అయిదేళ్ళ కాలంలో అదనంగా ఒక్క ఎకరాను కూడా సాగులోకి తీసుకురాలేదు. ఈ ఏడాది బడ్జెట్ చూస్తే ఈ విషయం తేటతెల్లమవుతుంది.

తెలంగాణ అభివృద్ధి అంతా ఆ ప్రాంతంలో లభించే ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకునే దానిపైనే ఆధారపడి ఉంటుందని శ్రీ వైఎస్ రాజశేఖర రెడ్డి దృఢంగా విశ్వసించేవారు. జలయజ్ఞం కింద ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించిన 86 ప్రాజెక్టులలో 35 తెలంగాణాలోనే ఉన్నాయి. ఇప్పటి వరకు జలయజ్ఞంలోని అన్ని ప్రాజెక్టులపైన 67,802 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా అందులో ఒక్క తెలంగాణలోని ప్రాజెక్టుల నిర్మాణం కోసమే 45 శాతం అంటే 30,000 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇరిగేషన్ శాఖ అధికారులు అందించిన వివరాల ప్రకారం జలయజ్ఞం ద్వారా భారీ ఎత్తున 1,441 టీఎంసీల నీటిని వినియోగంలోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంటే అందులో 650 టీఎంసీల నీరు ఒక్క తెలంగాణా ప్రాంతానికి మాత్రమే ఉద్దేశించినది. ఈ ప్రాంతంలోని అనేక ప్రాజెక్టులకు గోదావరి నీరే ఆధారంగా నిర్మాణాలను తలపెట్టడం జరిగింది. ఎందుకంటే సమృద్ధిగా వర్షాలు కురిసిన సంవత్సరంలో సుమారు 4,000 టీఎంసీల గోదావరి వరద నీరు ప్రాజెక్టులు లేని కారణంగా నిరుపయోగంగా సముద్రం పాలవుతున్నాయి. ఈ నది తెలంగాణలోని అయిదు జిల్లాల గుండా ప్రవహిస్తోంది. జలయజ్ఞం కింద తెలంగాణలో ఇప్పటి వరకు సాగులోకి వచ్చిన ప్రాంతం ఆంధ్రాలో సాగు కిందకు వచ్చిన ప్రాంతంతో సమానం. జలయజ్ఞం కింద తెలంగాణలో 49.8 లక్షల ఎకరాలను, ఆంధ్రా ప్రాంతంలో 50.8 లక్షల ఎకరాలు, రాయలసీమ ప్రాంతంలో 18.8 లక్షల ఎకరాలను కొత్తగా ఆయకట్టులోకి తీసుకురావాలని ప్రతిపాదించడం జరిగింది. రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ వరద కాలువ, ఎస్ఆర్ఎస్పీ ఫేజ్ 2తో పాటు ఇంకా అనేక ప్రాజెక్టులతో కలిపి తెలంగాణలో నీరు లేక బీడువారిన 21 లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేయాలన్నది జలయజ్ఞం లక్ష్యం. అయితే సాగుచేసే భూమి గోదావరి నీటి మట్టం కంటే 300 మీటర్ల ఎత్తున ఉండటంతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి ఎత్తిపోతల ద్వారా నీటిని తరలించడం ఒక్కటే మార్గం.

జలయజ్ఞం కింద తెలంగాణలో నిర్మించాలని తలపెట్టిన దేవాదుల వంటి ప్రాజెక్టులు తెలంగాణను సస్యశ్యామలం చేయటంలో రాగల అనేక శతాబ్దాల్లో ఎంతో ముఖ్య భూమిక పోషిస్తాయి. అలాగే ఒక ఎస్ఎల్‌బీసీని తీసుకున్నా మానవ ప్రయత్నంలో ఇంతటి చిత్త శుద్ధి ఉంటుందా అనే రీతిలో కొండల్ని తొలిచి తెలంగాణకు నీటి సదుపాయం కల్పించాలని భగీరథ ప్రయత్నం చేసింది వైఎస్సార్‌గారే. అలాంటిది ఆయన మరణం ఈ ప్రాంతంలో జల యజ్ఞాన్ని పూర్తిగా దెబ్బతీసింది. కొన్ని ప్రాజెక్టుల పనులు ఆరంభించే తీరిక కూడా గత నాలుగున్నరేళ్ళుగా ప్రభుత్వాలకు లేకపోయింది. ఇంకా పనులు ప్రారంభం కాని ప్రాజెక్టుల వివరాలు అనేకంగా ఉన్నాయి.జలయజ్ఞంలో ప్రారంభమై ఆగిపోయిన, సగం పనులు పూర్తి అయిన ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేసే



బాధ్యత మేము తీసుకుంటాం. ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్ట్‌ను జాతీయ ప్రాజెక్ట్‌గా చేపట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం ఇంకా ఆమోదించలేదు. దీనిని జాతీయ ప్రాజెక్ట్‌గా ప్రకటించి నిర్మాణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వమే తీసుకునేలా కేంద్రంపై వత్తిడి తీసుకువస్తాం. ఈ ప్రాజెక్ట్‌ల నిర్మాణ ప్రభావం మైనింగ్, ట్రాన్స్‌పోర్ట్, మాన్యుఫాక్చరింగ్, వినిమయ రంగాలపై పడి 2004-09లో ఆయా రంగాల పురోగతికి దోహదం చేస్తుంది.

## వ్యవసాయం - అనుబంధ కార్యకలాపాలు

వ్యవసాయ రంగంలో వైఎస్ఆర్ ప్రారంభించిన సంస్కరణలను ముందుకు తీసుకువెళ్ళడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది. గ్రామీణ ఆర్థిక రంగానికి మరింత ఊపు ఇచ్చేలా మన సంపదలన్నింటినీ పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలన్న పట్టుదలతో ఉంది. గడచిన 67 ఏళ్ళ కాలంలో దేశం అనేక రంగాలలో పురోగతి చెందినా ఇంకా చాలా మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఫలితంగా మన దేశంలో వ్యవసాయం ఆహార భద్రతకు ఒక వనరుగా ఉపయోగపడుతోంది. అలాగే దేశ జనాభాలో 60 శాతం మందికి వ్యవసాయం జీవనోపాధిని కూడా ఇస్తోంది. 1947లో 36 కోట్లు ఉన్న దేశ జనాభా 2014 నాటికి 122 కోట్లకు చేరింది. దీంతో వ్యవసాయ భూమి మరింత చీలికలూ పీలికలూ అయింది. పెరుగుతున్న జనాభా అవసరాలకు తగినట్లుగా వ్యవసాయోత్పత్తులను పెంచాలంటే మనకు అందుబాటులో ఉన్నవి రెండే పరిష్కార మార్గాలు. వ్యవసాయంలో కొత్త సాగు విధానాలను అమలు చేయడం, సాగును యంత్రాల సాయంతో నిర్వహించడం. అయితే సాగు భూమి చిన్న చిన్న కమతాలుగా విచ్ఛిన్నమైన కారణంగా ఈ రెండు పరిష్కార మార్గాలు అమలు సాధ్యం కాదు.

చిన్న రైతుకు సాగులో ఆధునిక పరిజ్ఞానం, మార్కెట్లు, నాణ్యమైన విత్తనాలు, క్రిమిసంహారక మందులు, ఎరువులు, సకాలంలో రుణాలు, పండించిన పంటలో కనీసం కొంత భాగమైన నిల్వ చేసుకునే సదుపాయాలు... ఇవేవీ అందుబాటులో లేవు. ఫలితంగా ఒక వైపు ఉత్పాదన స్థాయి పెరగకపోగా మరోవైపు రైతుకు తాను పండించిన పంటకు సైతం గిట్టుబాటు ధర లభించని పరిస్థితి ఉంది. రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగినా, ఒక ఎకరాకు రైతుకు లభించే ఆదాయం మాత్రం అందుకు అనుగుణంగా పెరగడం లేదు. ఈ విషయాలన్నింటినీ మా పార్టీ పరిగణనలోకి తీసుకుంటుంది. అధికారంలోకి రాగానే వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, వాణిజ్య బ్యాంకుల క్రియాశీల మద్దతుతో ప్రతి జిల్లాలో ఒకట్రెండు గ్రామాలను ఎంపిక చేసి సమీకృత విధానం ద్వారా సహకార ఉద్యమ పద్ధతిలో సాగును ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తుంది. ఈరోజున అందుబాటులో ఉన్న సమాచార, కమ్యూనికేషన్ పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా ఈ ప్రయోగం విజయాలను రాష్ట్రమంతటికీ విస్తరించి వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా తీర్చిదిద్దాలన్నది వైయస్ఆర్ కాంగ్రెస్ సంకల్పం. ప్రతి రైతుకు వ్యవసాయంపై కనీస రాబడులు, ఆదాయం వచ్చేలా చేయడానికి మా పార్టీ కట్టుబడి ఉంది.

గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ చేసుకునే సదుపాయాలు, వ్యవసాయ మార్కెట్ యార్డులు తగినంతగా

> ‘నిరుపేదలకు పట్టెడన్నం దొరికేటట్లు చేయడం ప్రభుత్వ ధర్మం, అందుకు ఎన్ని కోట్లు ఖర్చయినా వెనుకాడకూడదు’
>
> -వైయస్ రాజశేఖర్ రెడ్డి



విస్తరించకపోవడం లేదా అసలు లేకపోవడం అన్నది భారత వ్యవసాయ రంగాన్ని ఎన్నో ఏళ్ళుగా పట్టి పీడిస్తున్న సమస్య. గ్రామీణ ప్రాంతాల్లో గోడౌన్లు, శీతల గిడ్డంగులను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి జిల్లాలో కనీసం భూసార పరీక్షా సదుపాయాలు, నిపుణులు కలిగిన సంచార వ్యవసాయ వైద్యశాలలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. వీటి ద్వారా రైతులకు అక్కడికక్కడే తగిన సూచనలు,



సలహాలు ఇవ్వడానికి వీలవుతుంది. కృత్రిమ గర్భోత్పత్తి సదుపాయాలను పెంపొందించటం ద్వారా పశుగణాల అభివృద్ధిని సాధించేందుకు, వాటి ఆరోగ్య పరిరక్షణకు సంచార పశు వైద్యశాలల ఆవశ్యకత ఉంది. కాబట్టి 104 సేవల తరహాలోనే రైతుల ముంగిట్లో భూసార పరీక్షలు, వ్యవసాయ పద్ధతులపై వారికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు 102, 103 పేరుతో సంచార వ్యవసాయ వైద్యశాలలను ఏర్పాటు చేస్తాం. ముఖ్యమంత్రిగా వైయస్సార్ ప్రారంభించిన 'సీడ్ విలేజ్' కార్యక్రమాన్ని పటిష్టంచేసి, రైతులు ఉత్పత్తి చేసే విత్తనాలకు మార్కెట్ ధర వచ్చేలా చూస్తాం.

ఖర్చులు పెరిగిన కారణంగా వ్యయసాయం గిట్టుబాటు కానందువల్ల ఎంఎన్ఆర్ఈజీఏ నిధుల నుంచి వ్యవసాయ కార్యకలాపాలకు కేటాయింపులు వచ్చేలా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతాం. దానితో పాటు తగినంతగా సబ్సిడీలు అందించి, వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహిస్తాం. వ్యవసాయానికి వినియోగించే యంత్రాల కొనుగోలు అధిక ఖర్చుతో కూడి ఉన్నందున చిన్నతరహా రైతులు వాటిని కొనుగోలు చేసే పరిస్థితి ఉండదు. అందువల్ల ప్రభుత్వ సబ్సిడీలు, బ్యాంకు రుణాల ద్వారా వాటిని కొనుగోలు చేసేలా స్వయం సహాయక బృందాలుగా ఏర్పాటు కావటానికి రైతులను ప్రోత్సహిస్తాం.

సబ్సిడీపై విత్తనాలు, వడ్డీ లేని పంట రుణాలను అందించటమే కాకుండా రైతులకు 7 గంటలు అదీ పగటిపూట ఉచిత విద్యుత్ సరఫరా చేస్తాం. రైతులకు వ్యవసాయ ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) లభించేలా రూ. 3,000 కోట్లతో మార్కెట్ ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తాం. రైతులు తమ వ్యవసాయోత్పత్తులను నిల్వ చేయడంలో సమస్యలు ఎదుర్కొంటున్నందున రాష్ట్రంలో అదనంగా 40 లక్షల చదరపు అడుగుల మేర గిడ్డంగుల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత ఇస్తాం. రాష్ట్రంలో ఇద్దరు వ్యవసాయ మంత్రులను నియమిస్తాం. ఒకరు వ్యవసాయోత్పత్తులను పర్యవేక్షిస్తారు. మరొకరు పంట నిల్వ కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు. అదే విధంగా ప్రతి సంవత్సరం సాధారణబడ్జెట్‌తో పాటు వ్యవసాయ బడ్జెట్‌ను కూడా ప్రవేశపెడతాం. పండ్లు, కూరగాయలు ఉత్పత్తిలో మన రాష్ట్రం ప్రస్తుతం ఒకటి, రెండు స్థానాల్లో ఉంది. ఈ రంగంలో అధిక ఉత్పాదకత సాధించి, ఉత్పత్తిని పెంచేందుకు నీటిపారుదల వ్యవస్థను పటిష్టం చేయడానికి రెండో ప్రాధాన్యతను ఇస్తాం. వ్యవసాయోత్పత్తుల విలువ పెంచేందుకు గిడ్డంగులు, శీతల గిడ్డంగుల ఏర్పాటుకు విశేషంగా కృషిచేస్తాం. వైయస్ఆర్ ప్రారంభించిన 90 శాతం సబ్సిడీ డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని పటిష్టంగా కొనసాగిస్తాం.

ఇప్పుడున్న పంటల బీమా పథకం దేశవ్యాప్తంగా విఫలమైంది. అది రైతులకు కలుగుతున్న నష్టాలను పూడ్చటంలో ఏమాత్రం దోహదపడటం లేదు. దేశంలో 60 శాతానికి పైగా వ్యవసాయం వర్షాధార ప్రాంతాల్లోనే ఉన్నందున రైతులు ఎక్కువగా నష్టపోవటానికి అవకాశం ఉంది. వానల రాకను సరిగా అంచనా వేసే సదుపాయాలు లేనందువల్ల రైతులు మరింతగా నష్టపోతున్నారు. ఆదాయం సంగతి అటుంచితే ప్రతి 15 ఏళ్ళలో పదేళ్ళ పాటు రైతులు తమ పెట్టుబడులను పూర్తిగా కోల్పోతున్నారు. పేద రైతులు పెట్టే పెట్టుబడులకు కనీస ఆదాయం వస్తుందన్న హామీ లేకపోతే వారు వ్యవసాయాన్ని వదిలేసే ప్రమాదం ఉంది. దీన్ని అధిగమించటానికి అనువైన పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం. కౌలు రైతులకు బ్యాంకు రుణాలు వచ్చేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చట్టం చేసినప్పటికీ దానిలోని లొసుగుల కారణంగా అది పటిష్టంగా అమలు కావటం లేదు. ఈ సమస్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చి పరిష్కరిస్తాం.

2013-14లో రాష్ట్రం సాధించిన రూ. 53,124 కోట్ల వ్యవసాయ



స్థూల జాతీయోత్పత్తిలో పశు సంవర్ధక వాటా 25 శాతానికి దగ్గరగా ఉంది. ప్రస్తుతం రాష్ట్రం పాలు, మాంసం ఉత్పత్తి రంగాల్లో దేశంలో రెండో స్థానంలో, కోడిగుడ్ల ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉంది. దుర్భిక్ష పరిస్థితుల్లో రైతాంగానికి ఈ రంగం సాధారణంగా అండగా నిలుస్తోంది. మనకున్న విస్తృతమైన అటవీ సంపదతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఈ రంగాల్లో ముందుకు వెళ్ళడానికి మంచి సామర్థ్యం కలిగి ఉన్నాయి. విత్తనాభివృద్ధి, నాణ్యమైన పశు సంపద, వాటి కృత్రిమ గర్భోత్పత్తి విషయాల్లో మన రాష్ట్రం వెనుకబడి ఉంది.

పశువుల్లో కృత్రిమ గర్భోత్పత్తి కార్యక్రమాలను మొబైల్ క్లినిక్‌ల ద్వారా నిర్వహించడమే కాకుండా '102' పేరుతో సంచార పశు ఆరోగ్య కేంద్రాలను ప్రతి మండల కేంద్రంలోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.



## వైయస్ఆర్ వారసత్వం

స్వతంత్ర భారత దేశంలో అపరిమితమైన ప్రజాదరణ కలిగిన అతికొద్దిమంది రాజకీయ నాయకులలో అగ్రగణ్యుడైన దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి వారసత్వాన్ని కొనసాగించేందుకు మార్చి 2011లో ఆవిర్భవించినదే యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ). అత్యుత్తమ పనితీరుతో ప్రజల ఆదరాభిమానాలు అందుకుంటున్న తరుణంలోనే విధి ఆ మహానేతను పొట్టనబెట్టుకుంది. దురదృష్టవశాత్తు సెప్టెంబర్ 2, 2009న జరిగిన హెలికాప్టర్ దుర్ఘటనలో డాక్టర్ వైయస్ఆర్ మరణించారు. 2004 నుంచి 2009 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో కనివినీ ఎరుగని రీతిలో ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి సాధించింది. ఈ అభివృద్ధి ఫలాల కారణంగా సమాజంలో ఆనందం వెల్లివిరిసింది. స్వతంత్ర భారత దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ ఆరున్నర దశాబ్దాల్లో ఇలాంటి అభివృద్ధి,



పురోగతిని చూసింది లేదు. పేద ప్రజలు ఆయనను ఏకంగా దేవుడే అని నేటికీ కొలుస్తున్నారంటే, ఇంటింటా ఆయన ఫొటోలు పెట్టుకున్నారంటే రాష్ట్రంలో ప్రతి గ్రామానికి మాత్రమే కాకుండా, ప్రతి వాడలోనూ ఆయన విగ్రహాలు వెలిశాయంటే అందుకు కారణం పేదవాడి గుండెను తడిమిన ఆయన మరపురాని పరిపాలన మాత్రమే.

కులం. మతం, ప్రాంతం భేదం లేకుండా... చివరికి ఈ మనిషి నాకు ఓటు వేశాడా.. లేక వేరే పార్టీలో ఉన్నాడా.. అనే తేడా లేకుండా ప్రతి వ్యక్తికీ సాధికారతను కట్టబెట్టాలని ఆయనలో బలంగా నాటుకుపోయిన కోర్కె ఆయన ఆర్థిక విధానాలకు మూల స్తంభం అయింది. 2009లో అసెంబ్లీలో జరిగిన బడ్జెట్ చర్చలో ఆయన మాట్లాడుతూ, 'కాలక్రమాన ప్రతి పౌరుడు ఏ అవసరాలకూ ఇతరులపై ఆధారపడకుండా దర్జాగా, ఆత్మగౌరవంతో, మర్యాదగా తలెత్తుకుని జీవించేందుకు తగినంతగా అతడికి సాధికారతను కల్పించడమే మన లక్ష్యం' అని విస్పష్టంగా ప్రకటించారు. అంతకుమించి దానిని తన 5 ఏళ్ళ 3 నెలల పాలనలో ఆచరించి చూపించారు.

## పేదరికంపై పోరాటం

పేదరికం ఎక్కడ ఉన్నా అది మన నాగరిక సమాజంపైన మాయని మచ్చే అని ఆయన దృఢంగా విశ్వసించారు. యూరప్ ఈరోజున ఇంతగా అభివృద్ధి చెందిందంటే రెండుసార్లు వచ్చిన పారిశ్రామిక విప్లవాలు, పునరుజ్జీవనమే అందుకు కారణం. కానీ బ్రిటిష్ వలస పాలనలో మగ్గుతున్న కారణంగా భారత దేశం ఈ మూడింటిని అందిపుచ్చుకోలేకపోయింది. అందువల్లనే భారత దేశం నిరుపేద దేశంగా మిగిలిపోయిందన్న విషయం డాక్టర్ వైయస్ఆర్‌కు తెలుసు. ఈ నేపథ్యంలో ప్రతి వ్యక్తి సాధికారతను సాధించాలంటే కొన్ని దశాబ్దాల కాలం పడుతుంది. ఈలోగా కనీస అవసరాలు తీర్చుకునే విషయంలో వారికి ప్రభుత్వ సాయం ఎంతో అవసరం. ఈ అవగాహన ఉండబట్టే నిరుపేదలకు ఆహార భద్రత కల్పించడం మొదలుకుని ఆరోగ్య భద్రత, వృద్ధాప్య భద్రత, గృహ నిర్మాణం, ఉన్నత విద్యావకాశాల కల్పన వరకు అనేక సంక్షేమ కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సంక్షేమ కార్యక్రమాలను శాచ్యురేషన్ ప్రాతిపదికన (అంటే ఎంతమంది అర్హులు ఉంటే అందరికీ అందేలా) అమలు చేయడం వలన రాష్ట్రంలోని 80 శాతం ప్రజానీకం లబ్ధిపొందారు. ప్రజల కనీస అవసరాలను తీర్చలేకపోతే మనం ఆశించిన విధంగా వారికి సాధికారత(వారి కాళ్ళమీద వారే నిలబడే పరిస్థితి) కల్పించడం సాధ్యం కాదన్న భావన ఆ మహానేత దృఢ సంకల్పానికి నిదర్శనం. లౌకికవాదం, అందరినీ కలుపుకుపోయే రాజకీయాల పట్ల ఆయనకు తిరుగులేని చిత్తశుద్ధి ఉండేది. భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలకు సంబంధించిన అన్ని అంశాలకు కట్టుదిట్టమైన చట్టరూపం కల్పించడానికి ఆయన అవిశ్రాంతంగా పనిచేశారు.

సంక్షేమ కార్యక్రమాలతోపాటు వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్ సరఫరా, రైతులు, స్వయం సహాయక బృందాలకు సబ్సిడీతో రుణాల పంపిణీ వంటి పథకాలు రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పేదరికంలో మగ్గిపోతున్న వారి జీవన పరిస్థితులు మెరుగుపడటానికి ఎంతగానో దోహదం చేశాయి. తొమ్మిదేళ్ళ తెలుగుదేశం పాలనలో దుర్భరమైన కష్టాలు అనుభవించిన కోట్లాది మంది రైతులకు వైఎస్ఆర్ ఆశాజ్యోతి అయ్యారు. వ్యవసాయ రంగానికి ఆయన చేసిన మేళ్ళు దేశ చరిత్రలోనే తిరుగులేనివిగా నిలిచిపోయాయి.

భూమి పంపిణీ పథకంతోపాటు ప్రారంభించిన భూమి అభివృద్ధి పథకం వలన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జనాభాలో అత్యధిక శాతం లబ్ధి పొందారు. మైనారిటీల కోసం ఆయన ప్రవేశపెట్టిన 4 శాతం రిజర్వేషన్ ఆ వర్గంలో అనంతమైన ఆత్మవిశ్వాసాన్ని నింపింది. అలాగే రికగ్నైజేషన్ ఆఫ్ ఫారెస్ట్ యాక్ట్ 2006ను సమర్థంగా



అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో 14.12 లక్షల ఎకరాల మేర గిరిజనులను హక్కుదారులుగా చేయటం జరిగింది. దీని వలన 1.65 లక్షల మంది ఎస్టీల కుటుంబాలకు లబ్ధి చేకూరింది. ప్రధానంగా, అంతరించిపోతున్న కొన్ని గిరిజన జాతుల అభివృద్ధి కోసం డాక్టర్ వైఎస్ఆర్ చొరవ తీసుకుని వారి పరిరక్షణ - అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిజనులలో దారిద్ర్య రేటును తగ్గించి, 2015 నాటికి వారిలో అక్షరాస్యతను వృద్ధి చేయాలన్నది మన రాష్ట్ర గిరిజన సాధికారత విధానం (2010-2015) లక్ష్యం.

దీనికి తోడు, రాష్ట్రంలో పెద్దఎత్తున చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం, బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమం వలన రాష్ట్రంలో నిర్మాణ రంగం పెను వేగంతో పుంజుకుంది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కారణంగా వైఎస్ఆర్ అయిదేళ్ళ పాలనలో ఉపాధికి, కార్మికులకు కనీవినీ ఎరుగనంతటి డిమాండ్ ఏర్పడింది. ఫలితంగా అన్ని వర్గాల ప్రజలకు ఆదాయ వనరులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. దీంతో రాష్ట్రాన్ని ఎన్నో ఏళ్ళుగా పట్టి పీడిస్తున్న తీవ్రవాద సమస్య ఒక్క బుల్లెట్ కూడా పేల్చకుండానే కనుమరుగై పోయింది. తెలుగుదేశం పార్టీ, దాని అధినేత ఒక పద్ధతి ప్రకారం సాగిస్తున్న దుష్ప్రచారానికి విరుద్ధంగా వైఎస్ఆర్ అయిదేళ్ళ పాలన రాష్ట్ర ఆర్థిక రంగంలోని మూడు ప్రధాన విభాగాలకు నిస్సందేహంగా స్వర్ణ యుగమే అయ్యింది.

మరోవైపు, చంద్రబాబు నాయుడి తొమ్మిదేళ్ళ పాలన రాష్ట్ర ప్రజలకు భయానక జ్ఞాపకాలనే మిగిల్చింది. కార్గిల్ యుద్ధం, వాజ్‌పేయ్ గాలి పుణ్యమా అంటూ 1999లో చంద్రబాబు అధికారంలోకి వచ్చింది లగాయతు 2004 వరకు జరిగిన అన్ని ఎన్నికలలోను ఆయన పరాజయ పరంపర కొనసాగింది. 2004 సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలోని 42 ఎంపీలకుగాను టీడీపీకి కేవలం 5 మాత్రమే దక్కాయి. 2009లో సైతం టీడీపీకి దక్కింది కేవలం 6 ఎంపీలు మాత్రమే. ఇక 2009 తర్వాత టీడీపీ అటు అసెంబ్లీకీ, ఇటు లోక్ సభకు జరిగిన అన్ని ఉప ఎన్నికలలోనూ ఘోర పరాజయాలను చవి చూసింది. మొత్తంమీద టీడీపీకి ఈ రెండు పార్లమెంటు ఉప ఎన్నికలు, 42 అసెంబ్లీ ఉప ఎన్నికల్లో 16 శాతం ఓట్లు కూడా దక్కలేదు. ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్‌తో కలిసిపోవడం వల్లే నేడు ఆ పార్టీ దాదాపుగా అంతరించిపోయింది.

## బాబు పాలన భయానకం...

## వైఎస్ఆర్ పాలన సువర్ణయుగం

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తన విజన్ 2020 డాక్యుమెంట్ ద్వారా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుస్తానని వాగ్దానం చేశారు. స్వర్ణాంధ్రప్రదేశ్ కాదు కదా ఆయన హయాంలో రాష్ట్ర ఆర్థిక రంగంలోని మూడు ప్రధాన విభాగాలైన వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాలు కుదేలయ్యాయి. మూడింట్లోను వృద్ధి రేట్లు అంతకు ముందు దశకం (1984-94) లేదా ఆ తర్వాత వైఎస్ఆర్ హయాం (2004-2009) తో పోల్చుకుంటే దారుణంగా పడిపోయాయి.

### జీడీపీలో అదే రికార్డు

చంద్రబాబు తొమ్మిదేళ్ళ పాలనలో మొత్తం మీద సాధించిన జీఎస్‌డీపీ వృద్ధి రేటు 5.7 శాతం మాత్రమే. 1984-94 మధ్య కూడా ఇంతే వృద్ధి రేటు నమోదైంది. విభ్రాంతికరమైన విషయం ఏమిటంటే చంద్రబాబు హయాంలో నమోదైన వృద్ధి రేటు అదే కాలంలో నమోదైన జాతీయ సగటు రేటు కంటే ఒక పాయింట్ తక్కువే. 2004 నుంచి 2009 వరకు సాగిన వైఎస్‌గారి పాలనా కాలంలో రాష్ట్రం 9.6 శాతం పెరుగుదల రేటు నమోదు చేయగా జాతీయ సగటు 8.5 శాతంకు చేరింది. రాష్ట్రం చరిత్రలోనే వైఎస్ఆర్ పాలనలో సాధించిన 9.6 శాతం వృద్ధి రేటే నేటికీ రికార్డు.

### వ్యవసాయం పండగ అయింది

వ్యవసాయం దాని అనుబంధ కార్యకలాపాలలో వైఎస్ఆర్ సాధించిన పురోగతి అసమానం. 2004-09 మధ్య కాలంలో రాష్ట్రం 6.14 శాతం సగటు వార్షిక వృద్ధి రేటును సాధించింది. రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఏ అయిదేళ్ళలోను ఇంత అత్యధిక వృద్ధి రేటును గతంలో ఎన్నడూ సాధించలేదు. అలాగే 9 ఏళ్ళ చంద్రబాబు నాయుడు పాలనలో సాధించిన 3.84 శాతం వృద్ధి రేటు కంటే ఇది చాలా ఎక్కువ. వైఎస్‌గారి మరణానంతరం... అంటే 2009-14 మధ్య కాలంలో రాష్ట్రం సాధించిన వృద్ధి రేటు కేవలం 2.56 శాతం మాత్రమే.

### పరిశ్రమలకు మహర్దశ

ఇక పారిశ్రామిక రంగం విషయానికి వస్తే తొమ్మిదేళ్ళ చంద్రబాబు నాయుడు పాలనలో పారిశ్రామిక రంగం వృద్ధి రేటు కేవలం 6.17 శాతం మాత్రమే. ఇదే 1984-94 మధ్య కాలంలో వృద్ధి రేటు 8 శాతం ఉండేది. 2004-09 మధ్య వైఎస్ఆర్ హయాంలో పారిశ్రామిక రంగం 10.5 శాతం వృద్ధి రేటును సాధించింది. పైగా రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఏ అయిదేళ్ళలోను సాధించనంతటి వృద్ధి రేటు ఇది. వైఎస్ఆర్‌గారి పాలన అనంతరం 2009-14 మధ్య ఈ వృద్ధి రేటు 4.75 శాతానికి పడిపోయింది.

### పెట్టుబడులు - ప్రభుత్వరంగం

తొమ్మిదేళ్ళ చంద్రబాబు నాయుడు పాలనలో దావోస్ నుంచే కాదు ఏ దేశం నుంచి కూడా విదేశీ పెట్టుబడులు ప్రచారం చేసుకున్న స్థాయిలో రాష్ట్రంలోని మాన్యుఫాక్చరింగ్ రంగంలోకి రాలేదు. పైగా స్థానిక పారిశ్రామిక రంగం తీవ్రంగా దెబ్బతిన్న కారణంగా పెద్ద ఎత్తున పరిశ్రమలు మూతబడ్డాయి. ఉపాధి, ఉద్యోగాలు కోల్పోయి లక్షల



మంది కార్మికులు రోడ్డున పడ్డారు. సంస్కరణలకు ఛాంపియన్‌గా తనను తాను అభివర్ణించుకునే చంద్రబాబు నాయుడు పెద్ద సంఖ్యలో సహకార స్పిన్నింగ్, చక్కెర పరిశ్రమలను కారుచౌకగా అమ్మేశారు. సహకార సంస్థల పునర్వ్యవస్థీకరణ పేరిట మ్యాక్స్ చట్టాన్ని తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వం భారీ పెట్టుబడుల పెట్టిన సహకార పాడి పరిశ్రమలను ఉచితంగా ప్రైవేట్ రంగానికి కట్టబెట్టారు. ఏకంగా 60కి పైగా ప్రభుత్వరంగ సంస్థలను పెట్టుబడుల ఉపసంహరణ పేరిట సర్వనాశనంచేసి వాటిలోని పాతిక వేల మంది ఉద్యోగులను రోడ్డున పడేశారు. ఆయన పాలన అంతా మోయలేని నడ్డి విరిచే పన్నులతోను, వ్యవసాయంతో సహా అన్ని వర్గాల వినియోగదారులపై భారం మోపుతూ తరచుగా పెంచిన విద్యుత్ చార్జీలు, క్రమం తప్పకుండా పెంచిన ఆర్టీసీ చార్జీలు, మునిసిపల్ పన్నులతో సాగింది. యూజర్ చార్జీల కారణంగా రాష్ట్రంలో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజల జీవనం దుర్భరంగా మారిపోయింది. ఉద్యోగులు, నిరుద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి కడు హీనమైపోయింది. బహుళజాతి కన్సల్టింగ్ సంస్థలు రూపొందించిన ఆర్థిక విధానాలనే చంద్రబాబు తన విజన్‌గా చెప్పుకుని వాటిని ఆర్భాటంగా అమలు చేసిన ఫలితంగా రాష్ట్రంలో 75 శాతం శ్రామికులకు ఉపాధి కల్పించే వ్యవసాయ, గ్రామీణ ఆర్థిక రంగం పూర్తిగా కకావికలమైపోయింది.

## బాబు హైటెక్కులు

హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ రంగం అభివృద్ధికి తానే కారకుడినంటూ చంద్రబాబు చెప్పుకోవడం ఆయన నీతిమాలినతనానికి పరాకాష్ట. వై2కే వల్ల అమెరికాలో ఏర్పడిన డిమాండ్ కారణంగా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్...ఎగుమతులకు భారత దేశానికి గొప్ప అవకాశం వచ్చింది. ఆ సమయంలో ఆయనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన తన ముందు పని చేసిన ముఖ్యమంత్రులంతటి సమర్థుడై ఉన్నా ఆ అవకాశాన్ని అందిపుచ్చుకుని బల్క్ డ్రగ్స్ ఎగుమతుల మాదిరిగానే సాఫ్ట్‌వేర్ ఎగుమతులలో కూడా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టి ఉండేవారు. ఎందుకంటే దేశంలోని ప్రప్రథమ ఎస్టీపీఐ (సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్) 1991లోనే ఆంధ్రప్రదేశ్‌లోనే స్థాపించడం జరిగింది. అలాగే ప్రభుత్వ రంగ సాఫ్ట్‌వేర్ కంపెనీ అయిన కంప్యూటర్ మెయింటెనెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీఎంసీ) సైతం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంది. చంద్రబాబు సీఎం కాకముందే దేశం నుంచి ఉత్పత్తి అయ్యే బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం హైదరాబాద్‌లోని ఒక్క ఐడిపిఎల్ ఆధారంగా వచ్చిన కంపెనీల నుంచే జరిగితే ఎస్టీపీఐ, సీఎంసీ ఒక వైపు, సత్యం కంప్యూటర్ వంటి సాఫ్ట్‌వేర్ దిగ్గజం మరో వైపు ఉన్నప్పటికీ సాఫ్ట్‌వేర్ ఎగుమతులలో రాష్ట్రం ఆయన హయాంలో అగ్రస్థానం సాధించలేకపోయింది.

## ఐటీ నిజాలు

1995 సెప్టెంబర్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా



> 'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'
>
> -వైయస్ రాజశేఖర్ రెడ్డి

అధికారం చేపట్టడానికి ముందుగా సాఫ్ట్‌వేర్ ఎగుమతులలో దేశంలో 3వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ 2004 నాటికి 5వ స్థానానికి పడిపోయింది. 1995-96 మధ్య కాలంలో సాఫ్ట్‌వేర్ ఎగుమతులలో బెంగుళూరు, హైదరాబాద్‌కు మధ్య ఉన్న వ్యత్యాసం కేవలం 250 కోట్ల రూపాయలు మాత్రమే. అయితే 2003-04లో అంటే చంద్రబాబు అధికారం నుంచి దిగిపోయేనాటికి సాఫ్ట్‌వేర్ ఎగుమతులలో ఈ రెండు నగరాల మధ్య ఉన్న వ్యత్యాసం 2,500 కోట్ల రూపాయలకు పెరిగిపోయింది. 2003-04లో భారత దేశం నుంచి జరిగిన సాఫ్ట్‌వేర్ ఎగుమతులలో కర్నాటక వాటా 38 శాతం ఉండగా, ఆంధ్రప్రదేశ్ వాటా కేవలం 8 శాతం మాత్రమే. చాలా ఆలస్యంగా ఈ రంగంలోకి అడుగుపెట్టిన తమిళనాడు వంటి రాష్ట్రాలు ఆ తర్వాత కాలంలో అంటే... చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అధిగమించిపోయాయి. వాస్తవం ఇలా ఉంటే...మీడియాను మేనేజ్ చేసుకుని హైదరాబాద్...భారతదేశానికి ఐటీ రాజధాని అంటూ చంద్రబాబు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటం ప్రారంభించారు. ఈ విషయంలో అప్పటికే ఆంధ్రప్రదేశ్‌కు అందనంతగా ముందుకు వెళ్ళిపోయిన కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలు ఏనాడూ చంద్రబాబు మాదిరిగా టముకు వేసుకోలేదు.

## సేవారంగంలోనూ టీడీపీది వెనకబాటే

సేవా రంగంలో సైతం, చంద్రబాబు తొమ్మిదేళ్ళ కాలంలో వార్షిక వృద్ధి రేటు 7.14 శాతం మాత్రమే నమోదైంది. అదే 2004-09లో వైఎస్ఆర్‌గారి హయాంలో సేవా రంగం వార్షిక వృద్ధి రేటు 10.61 శాతం ఉంది. వైఎస్ఆర్‌గారి తదనంతరం 2009-14 మధ్య కాలంలో ఈ వృద్ధి రేటు 9.41 శాతానికి పడిపోయింది.

హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పేరిట 5,500 ఎకరాలు కట్టబెట్టే ఆలోచన చంద్రబాబుదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. భూములు మాత్రం రాసిచ్చాడు. కానీ, దానికి ఆయన శంకుస్థాపన కూడా చేయలేదు. అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన చేయడంతోపాటు రికార్డు సమయంలో దాని నిర్మాణం పూర్తి చేయించిన ఘనత మాత్రం వైఎస్ఆర్‌గారిదే. ఊరి చివర విమానాశ్రయాన్ని నిర్మించడానికి భూములు రాసిచ్చారుగానీ అక్కడికి అవాంతరాలు లేకుండా వెళ్ళేందుకు రోడ్డు వేయాలన్న ఆలోచన కూడా చంద్రబాబుకు రాలేదు. వైయస్ఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే 11.6 కి.మీ. పీవీ నరసింహారావు

ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించారు. ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ ముందుకు సాగేందుకు హైదరాబాద్‌లో 12 లేన్లతో 167 కిమీ మేర ఔటర్ రింగ్ రోడ్డు, 36 రేడియల్ రోడ్లతో ఒక మెగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ నిర్మించాలన్న ఆలోచన, దానికి కార్యరూపం వైఎస్ఆర్ చలవే. అంతేకాకుండా 16000 కోట్ల రూపాయల వ్యయం కాగల 74 కిమీ మెట్రో రైలు ప్రాజెక్ట్ నిర్మాణం కూడా వైఎస్ఆర్ ఆలోచనే. నగరానికి కృష్ణా ఫేజ్ 2, గోదావరి తాగునీటి సరఫరా ప్రాజెక్టలను ఆయనే పూర్తి చేశారు. రోడ్ల విస్తరణను వేగవంతం చేశారు. అనేక ఫ్లైవోర్లను కట్టించారు. సైబరాబాద్‌లో అత్యాధునిక భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థను నిర్మించి హైదరాబాద్‌ను ఒక అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దిన ఘనత కూడా వైఎస్ఆర్‌కే దక్కుతుంది.

వైయస్ఆర్‌గారి హయాంలోనే రాష్ట్రానికి ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలైన ఐఐటి, బిట్స్ పిలానీ, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చి, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, టాటా ఎనర్జీ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్, సింబయాసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఐఎంటీ ఘజియాబాద్, నాపియర్, డాక్టర్ సీఆర్ రావు స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్, మూడు ఐఐఐటీలు, పది విశ్వవిద్యాలయాలు వచ్చాయి. చంద్రబాబు నాయుడు హయాంలో కేంద్రంలో అన్ని ప్రభుత్వాలను తానే చక్రం తిప్పి నడిపించానంటాడు తప్ప పైన చెప్పిన ఏ ఒక్క సంస్థను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయలేకపోయాడు. పైగా ఇక్కడ ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను మూసివేయటంలో చంద్రబాబుకు ఉన్న దుర్మార్గమైన రికార్డును భవిష్యత్తులో ఏ రాష్ట్రం ముఖ్యమంత్రీ ఎప్పటికీ అధిగమించే అవకాశమే లేదు.

ఇవన్నీ గమనిస్తే 2004-09 మధ్య డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి ప్రభుత్వం పని తీరు రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా చూసిన అత్యుత్తమ పాలన. ఆయన పాలన తొమ్మిదేళ్ళ చంద్రబాబు పాలన, తదనంతరం వచ్చిన డాక్టర్ రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి పాలనకంటే ఎన్నో రెట్లు మెరుగైనది.

ప్రజాసంక్షేమం కోసం అలుపు, సొలుపు లేకుండా నిర్విరామంగా పనిచేసే ముఖ్యమంత్రిని చూసే గొప్ప అవకాశం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు లభించింది. అలాంటి మహామనిషి ప్రజల కష్టనష్టాలు స్వయానా తీర్చే కార్యక్రమానికి వెళుతుండగా హెలికాప్టర్ దుర్ఘటనలో మనందరికీ దూరం అయ్యారు. ఆయన హెలికాప్టర్ జాడ తెలియకుండా పోయిందన్న వార్త వినగానే మొత్తం రాష్ట్రంలో 23 జిల్లాల్లోని మారుమూల గ్రామాలు మొదలు రాజధాని వరకు అంతటా ప్రజలు తమ ఇష్టదైవాలకు ప్రార్థనలు చేశారు. మతాలు, ప్రాంతాలు, పార్టీలు మరిచిపోయి... దేవుడా మా ముఖ్యమంత్రిని రక్షించు.. అంటూ ప్రార్థనలు చేశారు. తర్వాత ఆయన ఆకస్మిక మృతి వార్తను విని తట్టుకోలేక రాష్ట్రంలో అనేక మంది ఆయన అభిమానుల గుండెలు ఆగిపోగా, మరికొందరు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇలా మరణించిన వారిలో అత్యధికులు తెలంగాణ వారే అన్నది గమనార్హం. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా మరణించినా, ముప్పై ఏళ్ళపాటు కాంగ్రెస్ పార్టీకి అత్యంత విధేయుడిగా పని చేసినా కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకోవడంలో విఫలం కావడం దురదృష్టకరం. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు, కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం ఏర్పాటుకు రెండు పర్యాయాలు కారణమైన డాక్టర్ రాజశేఖర రెడ్డి పట్ల ఆయన మరణాంతరం కాంగ్రెస్ పార్టీ అనుసరించిన వైఖరి అత్యంత దుర్మార్గం. మహానేత వైఎస్ఆర్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో వైయస్ఆర్ కాంగ్రెస్ ఆవిర్భవించింది. వైయస్ఆర్ ఆలోచనా విధానమే మాకు ఎప్పటికప్పుడు మార్గదర్శకంగా నిలుస్తోంది. అదే ముందుకు సాగిపోవడానికి మాకు ప్రేరణ ఇస్తోంది.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం

కాంగ్రెస్ హైకమాండ్ ఉద్దేశపూర్వకంగానే ప్రజల మనసుల్లో నుంచి వైయస్ఆర్ స్మృతులను చెరిపివేసే ప్రయత్నాలు ప్రారంభించింది. తమ ఆపద్బాంధవుడి హఠాన్మరణంతో గుండెలాగిపోయిన వ్యక్తులు, ఆ విషాద వార్తను విని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన వ్యక్తుల



కుటుంబాలను వ్యక్తిగతంగా కలుసుకుని వారిని ఓదార్చేందుకు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన ఓదార్పు యాత్రకు కాంగ్రెస్ హైకమాండ్ అనుమతిని నిరాకరించింది. పేద ప్రజల మనసుల నుంచి వైఎస్ఆర్ వారసత్వ జ్ఞాపకాలను సమూలంగా చెరిపేసేందుకుగాను ఆయన అప్పటి వరకు అమలు చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం చేయడం ప్రారంభించింది. ఫలితంగా రైతుల పరిస్థితి దయనీయంగా మారిపోయింది. 2009లో సంభవించిన వరదల్లో నష్టపోయిన రైతులకుగానీ ఇతరత్రా అకాల వర్షాల వల్ల నష్టపోయిన మిరప, పత్తి, మామిడి, వరి పంటల రైతులకు గానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందలేదు. పేద ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల నానాటికీ అసహనం పెరిగిపోయింది. దురదృష్టవశాత్తు



ఈ స్థితిలో ప్రధాన ప్రతిపక్షం అయిన తెలుగుదేశం పార్టీ పేద ప్రజల ప్రయోజనాలను కాపాడటంలో ఘోరంగా విఫలమైంది. పైగా ఆ పార్టీ కాంగ్రెస్ పార్టీతో జతకట్టి డాక్టర్ వైయస్ఆర్ కుటుంబంపై విష ప్రచారానికి దిగింది. దీంతో పేద ప్రజల కోసం నిత్యం పరితపించే వైయస్ఆర్ వారసత్వాన్ని కొనసాగిస్తూ వారి తరపున పోరాడేందుకు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చి 2011 మార్చిలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రారంభించారు.

ప్రజా సమస్యలపై పోరాడుతున్నందుకు, ఆ వర్గాలకు చెందిన అత్యధికుల ఓట్లను తనతో తీసుకుపోతున్నందుకు ఈర్ష్య చెందిన కాంగ్రెస్ హై కమాండ్ అప్రజాస్వామికంగా, అనైతికంగా సీబీఐ, ఈడీ, ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ల చేత శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డికి చెందిన సంస్థలపై దాడులు చేయించింది. దాడులతో తన కుటుంబాన్ని వేధింపులకు గురిచేసినా, తనను వెంటాడి, వేధించినా శ్రీ జగన్ మోహన్ రెడ్డి ఏమాత్రం వెనకడుగు వేయలేదు. రాష్ట్రంలో కనీసం ఒక్క పార్టీ అయినా తమ సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్న మనోస్థైర్యం పేద ప్రజలలో కల్పించేందుకు, ప్రజలతో మమేకమయ్యే ఓదార్పు యాత్రను ఆయన కొనసాగించారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పని తీరు

మార్చి 2011లో పార్టీని ప్రారంభించిన దగ్గర నుంచి రాష్ట్రంలో అసెంబ్లీకి 20, లోక్ సభకు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. కొత్తగా ఏర్పడ్డ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీకి జరిగిన 20 ఉప ఎన్నికలలో 18, లోక్ సభకు జరిగిన రెండు ఉప ఎన్నికలను అవలీలగా గెలుచుకుంది. అసెంబ్లీ ఉప ఎన్నికల్లో మొత్తం పోలైన ఓట్లలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 53.81 శాతం ఓట్లు లభించగా, కాంగ్రెస్‌కు 21.02 శాతం, తెలుగుదేశం పార్టీకి 19.48 శాతం ఓట్లు మాత్రమే దక్కాయి. టీడీపీకి రెండు లోక్‌సభ, ఆరు అసెంబ్లీ స్థానాలలో డిపాజిట్లు కూడా దక్కలేదు. అలాగే కాంగ్రెస్ పార్టీ సైతం ఒక లోక్‌సభ, ఆరు అసెంబ్లీ స్థానాలలో డిపాజిట్లు కోల్పోయింది. ఆరంభం నుంచే వైయస్ఆర్ కాంగ్రెస్ చూపిన ప్రభంజనం అది. ఇది ప్రజల ఆకాంక్షలకు, నమ్మకానికి నిలువుటద్దం.

పార్టీ ఆవిర్భవించిన అతి తక్కువ కాలంలో దానికి అంత ప్రజాదరణ లభించడానికి ఒక కారణం వైఎస్ఆర్ వారసత్వం అయితే ప్రజా సమస్యలపై అధికార కాంగ్రెస్‌తో పోరాటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి ప్రదర్శించిన తెగువ, చిత్తశుద్ధి మరో కారణం. వైఎస్ఆర్ అయిదేళ్ళ పాలనకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ తరచుగా విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలపై మోయలేని భారాన్ని మోపింది. వైఎస్ఆర్ పాలనలో ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచనేలేదు. గత నాలుగేళ్ళ 9 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలన పూర్తిగా స్తంభించిపోయింది. ప్రజా సమస్యల పరిష్కారం సంగతి పక్కన పెట్టి ప్రజలకు కొత్త సమస్యలను ప్రభుత్వమే తెచ్చిపెట్టింది. ఒక్క విద్యుత్ చార్జీల పెంపుతోనే ఆగకుండా, మునిసిపల్ పన్నులు, నీటి చార్జీలు, వాట్ రేట్లు, ఆర్టీసీ చార్జీలు పదే పదే పెంచుతూ ప్రజలపై పెను భారం మోపింది. ఒక తుపాను తర్వాత మరో తుపాను, ఒక వరద తర్వాత మరో వరద రాష్ట్రాన్ని ముంచెత్తి చేతికి వచ్చిన పంట నీటిపాలై, పశు సంపద, ఆస్తులకు అపార నష్టం వాటిల్లిన పరిస్థితులలో ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడంతో రైతులు, నేతన్నల పరిస్థితి దయనీయంగా మారిపోయింది. ఈ పరిస్థితులలో రైతులను ఆదుకోవడానికి వారి రుణాలను మాఫీ కాదుకదా, కనీసం రుణాలపై చెల్లించాల్సిన వడ్డీని సైతం ప్రభుత్వం మాఫీ చేయలేదు. నష్టపోయిన రైతులలో కనీసం 10 శాతం మందికి కూడా పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీలు దక్కలేదు. మూడేళ్ళలోపే ఎరువుల ధరలు 300 శాతం పెరగడంతో రైతుల కష్టాలు చెప్పనలవి కానంతగా మారాయి. ఇదే కాలంలో రైతులు పండించే పంటల గిట్టుబాటు ధరలు కేవలం 35 శాతం మాత్రమే పెరిగాయి. నేత కార్మికులు, గ్రామీణ చేతి వృత్తిదారుల పరిస్థితి ఇంతే. ఈ ప్రకృతి వైపరీత్యాలు అన్నింటిమధ్యా ప్రజల పక్షాన నిలిచి వారి తరపున వారి సమస్యలపై దీక్షలు, ధర్నాలు ఇతర పోరాటాలు జరిపింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే. మరోవైపు ప్రధాన ప్రతిపక్షం అయిన తెలుగుదేశం పార్టీ ప్రజా సమస్యలను విస్మరించి అధికార కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కు రాజకీయాలు చేయడంలో తలమునకలైపోయింది.

2013–14లో రాష్ట్రం సాధించిన రూ. 53,124 కోట్ల వ్యవసాయ స్థూల జాతీయోత్పత్తిలో పశు సంవర్ధక వాటా 25 శాతానికి దగ్గరగా ఉంది. ప్రస్తుతం రాష్ట్రం పాలు, మాంసం ఉత్పత్తి రంగాల్లో దేశంలో రెండో స్థానంలో, కోడిగుడ్ల ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉంది. దుర్భిక్ష పరిస్థితుల్లో రైతాంగానికి ఈ రంగం సాధారణంగా అండగా నిలుస్తోంది. మనకున్న విస్తృతమైన అటవీ సంపదతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఈ రంగాల్లో ముందుకు వెళ్ళడానికి మంచి సామర్థ్యం కలిగి ఉన్నాయి. విత్తనాభివృద్ధి, నాణ్యమైన పశు సంపద, వాటి కృత్రిమ గర్భోత్పత్తి విషయాల్లో మన రాష్ట్రం వెనుకబడి ఉంది. పశువుల్లో కృత్రిమ గర్భోత్పత్తి కార్యక్రమాలను మొబైల్ క్లినిక్‌ల ద్వారా నిర్వహించడమే కాకుండా '103' పేరుతో సంచార పశు ఆరోగ్య కేంద్రాలను ప్రతి మండల కేంద్రంలోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.



## పరిపాలన

- ప్రతి గ్రామంలోనూ ప్రజల ముంగిట్లోకి ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉంచాలన్నది మా లక్ష్యం. దీని కోసం ప్రతి గ్రామంలోనూ కార్యాలయం ఏర్పాటు చేసి

ఐరిస్ కార్యక్రమం ద్వారా రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, సామాజిక పింఛన్ కార్డులు, పక్కా ఇంటి కార్డులు, ఆధార కార్డు సహా ఏ కార్డు అయినా దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే ప్రజలకు అందించే విధానాన్ని అమలు చేస్తాం. ఈ కార్యాలయాల్లో కంప్యూటర్, ఇంటర్‌నెట్, ప్రింటర్, ఐరిస్ మిషన్, లామినేటింగ్ మిషన్ సదుపాయం ఉంటుంది.

- **సిటిజన్స్ చార్టర్ :** నిర్ణీత కాల వ్యవధిలో ప్రజల పనులు పూర్తయ్యేలా చూస్తాం.
- **ఫైళ్ళ సమీక్ష :** ఎమ్మార్వో కార్యాలయం మొదలు సచివాలయం వరకూ అన్ని ఫైళ్ళకూ బార్ కోడ్ ఇచ్చి ఫైళ్ళ సమీక్ష నిర్వహిస్తాం. ప్రజలు తమ ఫైళ్ళు ఏ కార్యాలయంలో, ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకోవటానికి ఇది తోడ్పడుతుంది.
- **మహిళా అదాలత్‌లు/ న్యాయ వ్యవస్థ :** మహిళా కేసులను త్వరితగతిన విచారించి, న్యాయం చేకూర్చటానికి రాష్ట్రంలోని అన్ని కోర్టులు సాయంత్రం పూట కూడా పనిచేస్తాయి.
- రాష్ట్ర స్థాయి లోకాయుక్త (లోక్‌పాల్)ని పటిష్టం చేస్తాం.
- అన్ని పంచాయతీల్లోనూ జన సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం.
- అర్హత ఉన్న అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం. ప్రజా పంపిణీ వ్యవస్థలో అవినీతిని నిర్మూలించి లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనం చేకూరుస్తాం.
- అన్ని ప్రభుత్వ కార్యక్రమాలనూ నిర్ణీత వ్యవధిలో సమీక్షించి, ప్రజాభిప్రాయం ప్రకారం మరింత పటిష్టపరుస్తాం.
- పదవీ విరమణ చేసిన న్యాయమూర్తి అధ్యక్షతన ఏర్పాటయ్యే కమిటీ అన్ని చట్టాలనూ పునఃపరిశీలిస్తుంది. కమిటీ సూచనల మేరకు కాలదోషం పట్టిన చట్టాలన్నింటినీ తొలగించి, వాటి స్థానంలో ఆచరణయోగ్యమైన చట్టాలను తీసుకువస్తాం.

**జిల్లాల్లోనే సూపర్ స్పెషాలిటీ**

- ప్రతి జిల్లా కేంద్రంలోనూ వైద్య కళాశాలతో అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తాం. రాష్ట్ర రాజధానిలో 17 నుంచి 20 ఫ్యాకల్టీ స్పెషాల్టీ ఆసుపత్రులతో జిల్లాల్లో ఉన్న సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రులను అనుసంధానం చేస్తాం. తద్వారా రొటేషన్ పద్ధతిలో స్పెషాలిటీ వైద్యుల్ని ప్రతి జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉండేలా చూస్తాం. ఎయిమ్స్ తరహా సూపర్ స్పెషాల్టీ మెడికల్ కాలేజీ ఏర్పాటు ద్వారా పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ సీట్ల సంఖ్యను రెట్టింపు చేస్తాం. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు, వైద్యులు, సిబ్బంది ఉండేలా చూస్తాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు మొత్తంగా వైద్య రంగాన్ని సంస్కరిస్తాం.
- ప్రజలకు ఎస్ఎంఎస్‌ల ద్వారా సమాచారాన్ని చేరవేసి, నూరు శాతం ఈ-గవర్నెన్స్‌ను సాధిస్తాం.
- భూమి రికార్డులన్నీ కంప్యూటర్లలో నిక్షిప్తం చేస్తాం. భూమి లావాదేవీలను బెంగళూరులో మాదిరిగా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తాం.

- కాలం చెల్లిన బ్రిటిష్ పోలీస్ చట్టం స్థానంలో కొత్త పోలీస్ చట్టాన్ని తెచ్చి ప్రజలకు సత్వరంగా, చిత్తశుద్ధితో పోలీసులు సేవలందించేలా చేస్తాం.
- **ఆరోగ్యం, పరిశుభ్రత, ఆహారం :** నీటి కాలుష్యంతో వచ్చే రోగాలను అరికట్టటానికి ప్రతి గ్రామంలోనూ ఆర్వో, రివర్స్ ఆస్మోసిస్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తాం. మినరల్ వాటర్‌ను నామ మాత్రపు ధరలకే సరఫరా చేసేందుకు ప్రభుత్వ నిధులను ఉపయోగిస్తాం. ఈ ప్లాంట్ల నిర్వహణలో స్థానిక నిరుద్యోగ యువతకు ప్రాధాన్యం ఇస్తాం.
- నిర్ణీత వ్యవధులలో పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, నూరు శాతం టీకాలు వేయించుకునేలా చేస్తాము. 'హయ్యర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్' సాధించటానికి నూరు శాతం 'డీ వార్మింగ్' చేస్తాం. పిల్లలకు ఉచితంగా కళ్ళద్దాలు అందిస్తాం.
- గుజరాత్, తమిళనాడులలో మాదిరిగా మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్యాడ్‌కు రూపాయి చొప్పున శానిటరీ నేప్కిన్‌ల సరఫరా చేస్తాం.
- ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లను నిర్మించటం ద్వారా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూస్తాం.
- ఆధార్ కార్డు సహాయంతో రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునే సౌకర్యం కల్పిస్తాం. వలస కూలీలకు ఇది బాగా ఉపయోగపడుతుంది. రేషన్ దుర్వినియోగం కాకుండా ఉంటుంది.
- రేషన్ దుకాణాల్లో విటమిన్ ఏ, డీ, ఐరన్, కాల్షియం బిళ్ళలు విక్రయించడం ద్వారా ఆహార పరిపుష్టత కల్పిస్తాం.
- మారుమూల ప్రాంతాలు, గిరిజన ప్రాంత గ్రామాలలో ఉచిత సౌరశక్తి లాంతర్లు, పొగరాని పొయ్యిలు ఏర్పాటు చేస్తాం.
- **విద్య - వైయస్ఆర్ అమ్మ ఒడి పథకం**

విద్యా వ్యాప్తి ద్వారా సామాజిక సాధికారత కల్పించటానికి ప్రాధాన్యత కొనసాగుతుంది. ప్రపంచ జనాభాలో భారత దేశ జనాభా 17 శాతం. కానీ ప్రపంచ భౌగోళిక విస్తీర్ణంలో మన దేశ వాటా 2.3 శాతం మాత్రమే. దీని వల్ల దేశంలో ఉన్న భౌతిక వనరులు ప్రజలకు పరిమితంగానే అందుబాటులో ఉంటాయి. ప్రజల ఆర్థిక పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉన్నప్పటికీ భౌతిక వనరుల అందుబాటును పరిగణలోకి తీసుకున్నట్లు అయితే అది అసాధ్యంగా కనిపిస్తుంది. అంతేగాక పనిచేయగల సామర్థ్యం ఉన్న జనాభా సంఖ్యా పరంగా చూస్తే.. అతి త్వరలో భారతదేశం ప్రపంచంలోనే మొదటి స్థానానికి చేరనుంది. కాబట్టి అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా మన యువత పోటీ పడకపోతే భౌతిక వనరుల ఆధారంగా ఉద్యోగావకాశాల వృద్ధికి భవిష్యత్తులో అవకాశాలు మృగ్యం అవుతాయి. అందుకే మన ప్రజల్లో ఎక్కువమంది విద్యావంతులైతేనే దేశం పటిష్టంగా ఉంటుంది.

ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకునే మన యువతను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు



తగ్గట్టుగా తీర్చి దిద్దేందుకు అమ్మ ఒడి పథకాన్ని తయారు చేశాం. మన దేశ సామాజిక పరిస్థితులను, ముఖ్యంగా మన రాష్ట్ర పరిస్థితులను గమనించిన మీదట ఒక విషయం తేటతెల్లం అయినది. పేదరికం కారణంగా అత్యధిక విద్యార్థులు చదువులను మధ్యలోనే వదిలిపెట్టేస్తున్నారు. వీరంతా కూలిపని చేసి కుటుంబాన్ని పోషించాల్సి రావడమే దీనికి కారణం. ఈ నిరక్షరాస్యత వల్లే మన రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సూచీ జాతీయ సగటు కంటే తక్కువగా ఉంది.

అందుకే నూటికి నూరు శాతం అక్షరాస్యతను సాధించటానికి అమ్మ ఒడి పథకాన్ని రూపొందించాం. అమ్మే తన పిల్లల భవిష్యత్తును నిర్ధారించేలా ఈ పథకాన్ని తయారు చేశాం. ఏ పిల్లవాడూ ఆర్థిక దుస్థితి కారణంగా చదువుకు దూరం కారాదన్న సంకల్పంతో ఈ పథకాన్ని తీర్చిదిద్దాం. ఇది బాల కార్మికులను రూపుమాపే ప్రయత్నంలో భాగం. ఇది కుటుంబంలో తల్లి పాత్రను మరింత పెంచే ప్రయత్నంలో భాగం. ఇది ఈ సమాజంలో విద్యాపరంగా, సామాజికంగా, ఆర్థికంగా ప్రతి కుటుంబంలోనూ ఒక విప్లవాన్ని సృష్టించే పథకం. ఈ పథకం కింద పిల్లల బంగారు భవిష్యత్తు కోసం అమ్మ చేయాల్సిందల్లా.. తన పిల్లల్ని బడికి పంపడమే. అలా బడికి పంపితే.. అమ్మ బ్యాంకు ఖాతాలోనే నేరుగా డబ్బులు జమ చేస్తాం. ఎల్‌కెజి నుంచి టెన్త్ దాకా రూ. 500 చొప్పున, ఇంటర్‌లో రూ. 700 చొప్పున, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి చదువులకు, పీజీకి అయితే 1000 రూపాయల చొప్పున ఒక్కో కుటుంబంలో గరిష్టంగా ఇద్దరు పిల్లలకు– తల్లి పేరుమీద బ్యాంక్ ఖాతా ప్రారంభించి అందులో జమ చేస్తాం. ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తాం. ప్రతి గవర్నమెంటు బడినీ ఇంగ్లీషు మీడియం చేస్తాం.

పాఠశాల, ఉన్నత విద్యా వ్యాప్తి కోసం వైయస్‌ఆర్ ప్రభుత్వం కనీ వినీ ఎరుగని రీతిలో పలు చర్యలు తీసుకున్నది. స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్సుమెంట్ లాంటి పలు పథకాలన్నింటినీ బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మరియు మైనారిటీలకే కాకుండా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు కూడా కొనసాగిస్తాం. పాఠశాలల్లో ఇంగ్లీషు మాధ్యమాన్ని ప్రవేశపెడతాం. రాష్ట్రంలోని అన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పాఠశాలల్లో సదుపాయాలను, ఉపాధ్యాయుల సంఖ్యను పెంచి వాటిని నవోదయ స్కూళ్ళ స్థాయికి పెంపొందిస్తాం. ప్రతి జిల్లాలో ఒక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలన్న లక్ష్యాన్ని సాధిస్తూనే నాణ్యమైన పాలిటెక్నిక్, ఐటీఐ, మెడికల్ విద్యా సంస్థలను విస్తృతపరిచి గ్రాడ్యుయేట్ స్థాయిలో 25 శాతం విద్యార్థుల నమోదును సాధించాలనుకుంటున్నాం. పైగా, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలను బ్రాడ్‌బాండ్‌తో అనుసంధానం చేసి కమ్యూనిటీ కళాశాలల ప్రక్రియ ద్వారా నైపుణ్యాలను పెంపొందించి విద్యా ప్రమాణాల స్థాయిని మరింతగా వృద్ధి చేస్తాం.

నూతనంగా ఏర్పాటువుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ స్థాయి విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని భారత ప్రభుత్వం హామీ ఇచ్చింది. వీటిల్లో ఒక

> 'ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ నాటికి సొంత ఇల్లు కలిగి ఉండేటట్లు చూడటం ప్రభుత్వాల కనీస బాధ్యత'
>
> -వైయస్ రాజశేఖర్ రెడ్డి

ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఎం, ఐఐఎస్ఈఆర్, కేంద్ర విశ్వవిద్యాలయం, పెట్రోలియం విశ్వవిద్యాలయం, వ్యవసాయ విశ్వవిద్యాలయం, ట్రిపుల్ ఐటి సంస్థలు కూడా ఉన్నాయి. ఇవే కాకుండా అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఏఐఐఎంఎస్) ప్రమాణాలకు తగ్గట్టుగా ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు బోధనా సంస్థ కూడా ఉంటుంది. వీటితో పాటు ప్రతి జిల్లాలో ఒక కేంద్రీయ విద్యాలయాన్ని నెలకొల్పేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం. ఇదే స్థాయిలో బిట్స్, ఐఐటీ, సింబయాసిస్, టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చి, టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, జేవియర్ ఇనిస్టిట్యూట్ లాంటి సంస్థలను సంప్రతించి రాష్ట్రంలో వాటి శాఖలు ఏర్పాటు చేసేలా ప్రయత్నిస్తాం. ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఒక విశ్వవిద్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసేలా చూస్తాం.

## మహిళా సాధికారత

వైయస్‌ఆర్ అమ్మ ఒడి పథకం తగిన రీతిలో మహిళలకు ప్రతి నెలా ఆర్థిక సాధికారత చేకూరుస్తుంది. తద్వారా బాలికలు పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళి విద్యను అభ్యసించగలుగుతారు. మహిళా సాధికారికతలో ఇదొక ముందడుగు. మన రాష్ట్రంలో ఇప్పటికే మహిళలకు స్థానిక, పంచాయతీరాజ్ సంస్థల్లో 50 శాతం, విద్యా సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. మహానేత వైయస్‌ఆర్ తీసుకున్న చర్యల వల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మహిళా స్వయం సహాయక బృందాల ఏర్పాటులో మన రాష్ట్రం ఇప్పటికే అగ్రస్థానంలో ఉంది. వ్యవసాయ ఉత్పాదనల సేకరణలో మహిళల సేవలను వినియోగించుకోవటం ప్రభుత్వం ఇంతకు ముందే ప్రారంభించింది. ఈ రంగానికి దేశం మొత్తంలో బ్యాంకులు ఇచ్చిన రుణాలలో 50 శాతానికి పైగా ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి. మహిళా స్వయం సహాయక బృందాలు తీసుకున్న రుణ బకాయిలను మాఫీ చేయాలన్న డిమాండ్ నేపథ్యంలో, డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తాం. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో స్వయం సహాయక బృందాల కార్యకలాపాలను మరింతగా విస్తృత పరుస్తాం. భవిష్యత్తులో వడ్డీ లేని రుణాలివ్వడానికి వీలుగా స్వయం సహాయక బృందాలకు ఇచ్చే రుణాలపై వడ్డీని క్రమబద్ధీకరిస్తాం. ప్రతి నెలా వృద్ధులు, దుస్థితిలో ఉన్న మహిళలకు ఇచ్చే పింఛన్లను రూ. 200 నుంచి రూ. 700కు,



వికలాంగులకిచ్చే పింఛన్లను రూ. 1000కి పెంచుతాం.

గ్రామీణ ప్రాంతాలలో మద్యం విక్రయాలు విచ్చలవిడిగా తయారైనాయి. దీని వల్ల గ్రామీణులు తమకు పెరిగిన ఆదాయాన్ని కోల్పోవడమే కాక అనారోగ్యానికి కూడా గురవుతున్నారు. దీని వల్ల కుటుంబాల్లో అలజడులు చెలరేగి, నేరాలు కూడా పెరుగుతున్నాయి. మద్యపానానికి వ్యతిరేకంగా ఒక పక్క ప్రచారం చేపట్టి మరో పక్క అవగాహన కల్పించడం ద్వారా దశలవారీగా మద్యపాన వినియోగాన్ని తగ్గించటానికి చర్యలు తీసుకుంటాం. బెల్టు షాపులను రద్దు చేసి, గ్రామాలలో కల్తీసారా అమ్మకాలు లేకుండా చేస్తాం. ఇందు కోసం వెయ్యికి పైగా జనాభా ఉన్న ప్రతి గ్రామంలోనూ 10 మంది మహిళా పోలీసులను ఆ గ్రామం నుంచే నియమిస్తాం. అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో మాత్రమే మద్యం అమ్మేలా చర్యలు తీసుకుంటాం. మద్యం ధరలు షాక్ కొట్టేలా నిర్ణయిస్తాం.

మద్యం ధరలు షాక్ కొట్టేలా నిర్ణయిస్తాం. త్రీస్టార్, ఫైవ్‌స్టార్ హోటళ్ళకు మద్యాన్ని పరిమితం చేస్తాం. అక్కడా మద్యం ధరలు చుక్కల్లో ఉండేలా నిర్ణయిస్తాం.

ఈ చర్యలతో పాటు గృహిణుల ఇబ్బందులు తొలగించటానికి వంట గ్యాస్ సిలిండర్‌మీద ఒక్కో దానికి రూ. 100 చొప్పున ఏడాదిలో 12 సిలిండర్ల వరకు సబ్సిడీ ఇస్తాం. అదేవిధంగా ఇప్పుడు అమలులో ఉన్న ఒక రూపాయికే కిలో బియ్యం పథకం కింద ప్రతి నెల ఒక వ్యక్తికి ఇస్తున్న బియ్యాన్ని 4 కిలోల నుంచి 6 కిలోలకు పెంచుతాం. దీనితో మహానేత వైయస్ఆర్ 2009లో ఇచ్చిన వాగ్దానాన్ని కూడా అమలు చేసినట్లవుతుంది.

## యువజన సాధికారత

రానున్న కొన్ని దశాబ్దాల్లో ప్రపంచంలోనే అత్యధిక శ్రమశక్తి గల దేశంగా భారత్ రూపొందే అవకాశాలున్నాయి. మిగతా దేశాలు రిటైరయ్యే దశకు చేరుకుంటే.. యువత ఎక్కువగా ఉన్న దేశంగా భారత్ నిలుస్తుంది. జాతి నిర్మాణ కార్యక్రమాల్లో ఈ యువశక్తిని వినియోగించి, వారిలో లౌకిక వాదం, జాతీయ సమగ్రత లాంటి భావాలు పెంపొందించటానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నడుం బిగిస్తుంది. క్రీడలు, విద్య, శిక్షణ, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రస్తుతం అమలులో ఉన్న యువజన కార్యక్రమాలను పరిపుష్టం చేసి, కొత్త కార్యక్రమాలను ప్రారంభించి వాటన్నింటిలో స్త్రీ పురుషులకు సమానావకాశాలు కల్పించి, అభివృద్ధి కార్యక్రమాల్లో వారి ఆసక్తిని పెంపొందించి, వారంతా పాలు పంచుకునేలా చేస్తాం.. క్రీడలు, ఎన్‌సీసీ కార్యక్రమాలను మరింతగా విస్తరించి, శారీరక దృఢత్వంతో, క్రమశిక్షణతో యువత మెలిగేలా చేస్తాం.

## అసంఘటిత కార్మికులు...

భవన నిర్మాణ కార్మికులు, కార్పెంటర్లు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, క్లీనర్లు, హమాలీలు, రిక్షా కార్మికులు, ఆటో రిక్షా డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, హోటల్ కార్మికులు, దుకాణాల్లో కార్మికులు, పేపర్ బాయ్స్, మిల్క్ వెండర్లు, హాకర్లు వంటి అసంఘటిత కార్మికులకు బీమా సదుపాయం కల్పిస్తాం. వారికి జాబ్ కార్డులు ఇస్తాం.

## బలహీన వర్గాల వారికి ఇళ్ళు

మహానేత వైయస్ఆర్ ప్రారంభించిన కార్యక్రమాన్ని కొనసాగిస్తూ.. ఏటా విద్యుత్ కనెక్షనూ, మరుగుదొడ్డి కలిగిన 10 లక్షల ఇళ్ళను నిర్మించడం ద్వారా వచ్చే అయిదేళ్ళలో 50 లక్షల ఇళ్ళను నిర్మించి రాష్ట్రంలో పూరి గుడిసె అనేదే లేకుండా చేస్తాం.
మార్జిన్ మనీగానీ, రుణ భారం గానీ లేకుండా చేసి లబ్ధిదారుల్ని ఇంటి హక్కుదారులుగా మారుస్తాం.

## వైద్యం - ఆరోగ్యం

## ఆరోగ్యశ్రీ - 108 - 104 సేవలు

### ఆరోగ్యానికి శ్రీకారం

మహానేత వైయస్ఆర్ తీసుకున్న గొప్ప చర్యల్లో కుటుంబానికి ఏడాదికి రూ. 2 లక్షలు చొప్పున ఉచిత వైద్య సేవలు అందించిన ఆరోగ్యశ్రీ పథకం అత్యంత మహత్తరమైనది. దీని వల్ల రాష్ట్రంలో 80 శాతం మంది ప్రజలు లబ్ధి పొందారు. మిగతా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ పథకం పట్ల ఎంతో ఆసక్తిని కనబరిచాయి. ఆరోగ్యశ్రీ నుంచి తొలగించిన 133 వ్యాధులను మళ్ళీ ఆ పథకంలో చేర్చి, మరిన్ని ఆస్పత్రుల్లో పథకం అమలయ్యేలా చూస్తాం. బధిరులకు, మూగవారికి... ప్రత్యేకంగా కాక్లియర్ ఇంప్లాంట్ వైద్యానికి అయ్యే పూర్తి ఖర్చును రీయింబర్సు చేస్తాం. ఈ ఖర్చు ఒక్కోసారి రూ. 6 లక్షల వరకూ ఉంటుంది.

- 108, 104 వాహనాల సంఖ్యను మరింతగా పెంచి ఆరోగ్య సేవల రంగాన్ని పటిష్టం చేస్తాం.
- పేదలకు ఉచితంగా కంటి అద్దాలు సరఫరా చేస్తాం.
- సుగర్, బీపీ వ్యాధులకు కూడా 104 ద్వారా పరీక్షలు నిర్వహి ట్రీట్‌మెంట్ ఇప్పిస్తాం.
- ప్రతి జిల్లా కేంద్రంలోనూ వైద్య కళాశాలతో అనుబంధం ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి మేం కట్టుబడి ఉన్నాం.
- ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ సరిపడినన్ని మందులు, వైద్యులు, సిబ్బంది ఉండేలా చూస్తాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు వైద్య రంగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయటానికి మేం అత్యధిక ప్రాధాన్యత ఇస్తాం.
- **ఆపరేషన్ లేదా తీవ్ర ప్రాక్చర్లకు వైద్యం పొంది ఆసుపత్రి నుంచి బయటపడినా పనిచేయలేని రోగికి ఉపాధి,**





మందుల కోసం నెలకు రూ. 3000 చొప్పున సహాయం చేస్తాం.

### మెడికల్ పీజీ సీట్లు రెట్టింపు

- ఎయిమ్స్ తరహా సూపర్ స్పెషాలిటీ మెడికల్ కాలేజీ ఏర్పాటుచేసి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ సీట్ల సంఖ్యను రెట్టింపు చేస్తాం.

## వెనుకబడిన తరగతుల సంక్షేమం...

వెనుకబడిన తరగతుల సంక్షేమంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిగారి పరిపాలన ఒక విప్లవాన్ని సృష్టించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం శతాబ్దాలుగా ఉన్నత విద్యకు దూరమైన బీసీల కుటుంబాల్లో డాక్టర్లను, ఇంజనీర్లను, పీజీలను, ఇతర వృత్తివిద్యల వారిని తయారు చేసింది. ఇంటింటా చదువుల దీపాన్ని వెలిగించింది. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ వృత్తులు, కళాకారులుగా ఉండే బీసీలు చంద్రబాబు నాయుడు పరిపాలనలో ఎంతగానో దెబ్బతినిపోయారు. పల్లెకు, గ్రామీణ వృత్తులకు, వ్యవసాయానికి జీవం పోసింది మళ్ళీ వైఎస్సార్‌గారి పాలనలోనే. అలాగే బీసీలకు పరికరాల పేరిట చంద్రబాబు నాయుడు ఏకంగా రూ.625 కోట్ల కుంభకోణానికి పాల్పడి... ఇప్పుడు బీసీలకు మేలు చేశానని చెప్పుకుంటున్నాడు. వైఎస్సార్ సంక్షేమ పథకాల్లో ఎక్కువ శాతం బీసీల అభ్యున్నతికి ఉద్దేశించినవే. అదే స్ఫూర్తిని వైఎస్సార్ కాంగ్రెస్ కొనసాగిస్తుంది.

### బీసీలకు సబ్‌ప్లాన్... బడ్జెట్‌లో రూ.12,000 కోట్లు కేటాయింపు

- చట్ట సభల్లో బీసీల రిజర్వేషన్ల కోసం కట్టుబడిన పార్టీగా కేంద్రంమీద ఒత్తిడి తీసుకువస్తాం
- బీసీల్లో క్లాసిఫికేషన్ మార్పునకు వస్తున్న విజ్ఞప్తులన్నింటినీ సానుకూలంగా పరిశీలిస్తాం
- వయో వృద్ధుల పింఛన్ వయోపరిమితిని 65 నుంచి 60కి తగ్గిస్తాం
- బీసీ కులవృత్తులవారికి వృత్తి పన్ను, సేవా పన్ను రద్దుచేస్తాం. సంబంధిత బకాయిలు రద్దు చేస్తాం
- చేనేతలకు ప్రత్యేకంగా రూ.1200 కోట్ల బడ్జెట్
- చేనేతన్నల పింఛన్‌ను రూ.1000కి పెంచుతాం
- బీసీలకు, ఈబీసీలకు ఆదాయ పరిమితిని రూ.2.5 లక్షలకు పెంచుతాం
- బీసీ కులాలకు వైఎస్‌గారి హయాంలో ఎంతో ప్రేమతో 9 ప్రత్యేక కార్పొరేషన్లు (వడ్డెర, వాల్మీకి, సగర, భట్రాజు, కృష్ణ పూసల, మేదర, శాలివాహన, విశ్వ బ్రాహ్మణ, దర్జీ) ఏర్పాటయ్యాయి. వాటిని పరిపుష్టం చేస్తాం.
- బీసీలను పారిశ్రామికులుగా తీర్చి దిద్దేందుకు ప్రోత్సాహం
- ఉపకార వేతనాల్లో ధరలకు అనుగుణంగా మార్పులు తెస్తాం
- పూర్తి స్థాయిలో(100కు 100శాతం) ఫీజు రీయింబర్స్‌మెంటును ప్రభుత్వమే చెల్లిస్తుంది
- వృత్తిదార్లకు ప్రత్యేక కార్పొరేషన్
- బీసీ వృత్తుల్లో ఉన్న మహిళలకు ప్రత్యేక సహకార సంఘాల ఏర్పాటు, ఉపాధి-మార్కెటింగ్ అవకాశాల పెంపు.
- వృత్తి దారులకు పనిముట్లపై సబ్సిడీ
- వృత్తుల ఆధునికీకరణను ప్రోత్సహిస్తాం. ఆధునిక పద్ధతుల్లో శిక్షణ ఇప్పిస్తాం.
- ప్రతి జిల్లాకూ ఒక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేసి మార్కెట్ సదుపాయాలు కల్పిస్తాం.
- నామినేటెడ్ పదవులు, ఉన్నత పదవుల నియామకాల్లో మూడో వంతు బీసీలకు ఇస్తాం.
- సమకాలీన సవాళ్ళను ఎదుర్కొనేలా బీసీలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా తీర్చి దిద్దుతాం.
- కల్లు గీత కార్మికులు కల్లు గీసే సమయంలో చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తూ పడి మరణిస్తే.. వారి కుటుంబాలకు రూ. 3 లక్షల వరకూ నష్టపరిహారం అందజేస్తాం. నెలలోగానే ఈ మొత్తాన్ని చెల్లిస్తాం. గీత కార్మికుడు అంగవైకల్యానికి గురై, శాశ్వతంగా వృత్తికి అనర్హుడు అయితే రూ.1.5 లక్షలు చెల్లిస్తాం.



- తాటి, ఈత, కొబ్బరి, ఖర్జూర ఉత్పత్తులను

ప్రోత్సహిస్తాం.

- చేనేత కార్మికులకు రుణాలు మాఫీ చేస్తాం. చేనేత కార్మికులకు రూ లక్ష వరకూ వడ్డీ లేని రుణాలివ్వటమే కాకుండా వారికి చేనేత షెడ్డుతో కలిపి ఇల్లు కట్టించి ఇస్తాం. మరమగ్గాల చేనేత కార్మికులకు యూనిట్‌కు రూ. 1.50కి విద్యుత్ సరఫరా చేస్తాం. జనతా వస్త్రాల పథకాన్ని పునరుద్ధరించటం ద్వారా అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ, పాఠశాలల్లోనూ చేనేత వస్త్రాల వినియోగాన్ని తప్పనిసరి చేస్తాం.
- మహానేత హయాంలో గొర్రెలు, మేకల పెంపకందార్లకు లభించిన ప్రోత్సాహకాలను కొనసాగించటమే కాకుండా... 103 ద్వారా వారికి ఇంటి చేరువలోనే గొర్రెలు, మేకలకు వైద్య సదుపాయం కల్పిస్తాం.
- రజకులకు అధునాతన దోభీ ఘాట్‌లు నిర్మింపజేస్తాం. రజకులను ఎస్సీలుగా గుర్తించాలన్న డిమాండ్‌ను సానుకూలంగా పరిశీలిస్తాం.
- క్వారీల లీజుల్లో వడ్డెరలకు ప్రాధాన్యం
- స్వర్ణ కారులకు పోలీసుల వేధింపులనుంచి రక్షణ
- మేదరలకు సబ్సిడీమీద వెదురు సరఫరా, అటవీ శాఖ వేధింపుల నుంచి రక్షణ
- సగర(ఉప్పర) కులాలవారికి నిర్మాణ రంగానికి సంబంధించిన బోర్డుల్లో ప్రాధాన్యం ఇస్తాం.
- భవన నిర్మాణ కార్మికులకు మెరుగైన ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తాం.
- సంచార జాతుల, అత్యంత వెనుకబడిన (ఎంబీసీ) వర్గాల ప్రయోజనాలు కాపాడుతాం.

## షెడ్యూల్డ్ కులాల సంక్షేమం...

చంద్రబాబు హయాంలో ఎస్సీ ఎస్టీలకు 1999-2000 బడ్జెట్‌లో అతి తక్కువగా 3.46, 0.61 శాతం నిధులు ఖర్చు చేస్తే... అత్యధికంగా వైఎస్‌గారి హయాంలో ఎస్సీలకు 12.56, ఎస్టీలకు 8.04 శాతం నిధులు వెచ్చించారు. దళితుల సంక్షేమానికి సంబంధించి ఏ పథకాలనయినా శాచ్యురేషన్ పద్ధతిలో అమలు చేయటమే కాకుండా... ఎస్సీ, ఎస్టీల భూ పంపిణీ, వారి భూములను సాగు యోగ్యంగా మలచే పథకాలు, వారికిచ్చిన రుణాల మాఫీ వంటి కార్యక్రమాలు చరిత్రలో ఏనాడూ లేని విధంగా జరిగినది వైఎస్‌గారి హయాంలోనే. వైఎస్సార్ కాంగ్రెస్ ఆ స్ఫూర్తిని పుణికిపుచ్చుకుని ఆవిర్భవించిన పార్టీగా ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కంకణబద్ధం అవుతోంది.

- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మళ్ళకుండా పూర్తి చర్యలు తీసుకుంటాం.
- ఎస్సీ కమిషన్ ఏర్పాటు, దానికి మరిన్ని అధికారాలు
- నామినేటెడ్ పోస్టుల్లో ఎస్సీలకు ప్రాధాన్యం ఇస్తాం
- క్యాలెండర్ ఏర్పాటు ద్వారా ఏటా ఉద్యోగ నియామకాలు. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ.
- ఎస్సీల కాలనీలలో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్లు సదుపాయాలు కల్పిస్తాం. ఈ కాలనీలన్నింటిలో రోడ్లు, పారిశుధ్య వసతులు కల్పిస్తాం.
- శాచురేషన్ ప్రాతిపదికన ఎస్సీలకు అర్హతగల ప్రతి ఒక్క కుటుంబానికీ పక్కా ఇల్లు కట్టించి ఇస్తాం. మార్జిన్ మనీ, రుణ భారం లేకుండా ఎస్సీలకు ఇల్లు, ఇంటి పట్టాలు ఉచితంగా ఇచ్చి హక్కుదారులుగా మారుస్తాం.
- ఎస్సీలలో భూమి లేని ప్రతి నిరుపేద కుటుంబానికి సాగునీటి సదుపాయం కల్పించి ఒక ఎకరం భూమిని ఇస్తాం.
- అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో సదుపాయాలు విస్తృత పరిచి, ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచుతాం.
- వృద్ధుల పింఛన్ వయోపరిమితిని 65 నుంచి 60 సంవత్సరాలకు తగ్గిస్తాం.



- అంబేద్కర్ బోధనలను, జీవితాన్ని బోధనాంశంగా చేరుస్తాం
- వైఎస్సార్‌గారి బాటలోనే ఎస్సీ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు అందిస్తాం. అభ్యుదయ పారిశ్రామిక వేత్తలకు రూ. 5 కోట్ల వరకు రుణ సదుపాయం కల్పించాలన్న వైఎస్‌గారి విధానం కొనసాగింపు.

## షెడ్యూల్డ్ తెగల సంక్షేమం...

దేశంలోనే తొలిసారిగా ఎస్టీలకు దాదాపు 14 లక్షల ఎకరాల మేరకు అటవీ భూములపై గిరి పుత్రులకు హక్కులు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు మాత్రమే. వైఎస్సార్ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కటీ ప్రతి ఒక్క గిరిజన తండాకు, ప్రతి ఒక్క గిరిజన గ్రామానికీ చేరింది. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ అనేది ఒక చట్టం కాక మునుపే వారికి సబ్‌ప్లాన్ శాతానికి మించి బడ్జెట్ కేటాయింపులు చేసిన ఘనత మహా నేతది. గిరిపుత్రులపట్ల వైఎస్సార్ కాంగ్రెస్ అదే నిబద్ధతను కనబరుస్తుంది.

- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మళ్ళకుండా పూర్తి చర్యలు తీసుకుంటాం.
- ఎస్టీ కమిషన్ ఏర్పాటు, దానికి మరిన్ని అధికారాలు
- నామినేటెడ్ పోస్టుల్లో గిరిజనులకు ప్రాధాన్యం

ఇస్తాం

- క్యాలెండర్ ఏర్పాటు ద్వారా ఏటా ఉద్యోగ నియామకాలు. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ.
- గిరిజన తండాలు, గూడేలలో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్ల సదుపాయాలు కల్పిస్తాం. రోడ్లు, పారిశుధ్య వసతులు కల్పిస్తాం.
- శాచురేషన్ ప్రాతిపదికన ఎస్టీల్లో అర్హతగల ప్రతి ఒక్క కుటుంబానికీ పక్కా ఇల్లు కట్టించి ఇస్తాం. మార్జిన్ మనీ, రుణ భారం లేకుండా ఎస్టీలకు ఉచితంగా ఇల్లు కట్టించి వారిని హక్కుదారులుగా మారుస్తాం.
- గిరిజనుల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తాం.
- అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో సదుపాయాలు విస్తృత పరిచి, ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచుతాం.
- వృద్ధుల పింఛన్ వయోపరిమితిని 65 నుంచి 60 సంవత్సరాలకు తగ్గిస్తాం.
- గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తాం
- 500 జనాభాను మించిన తండాలను, గూడేలను గ్రామ పంచాయతీలు చేస్తాం.
- అభ్యుదయ గిరిజన పారిశ్రామిక వేత్తలకు రూ. 5 కోట్ల వరకు రుణ సదుపాయం కల్పించాలన్న వైఎస్‌గారి విధానం కొనసాగిస్తాం.
- ఐటీడీయేని సమూలంగా సంస్కరించి, దాని ద్వారా గిరిజనుల సర్వతోముఖ అభివృద్ధికి పాటుపడతాం.
- నాన్ షెడ్యూల్ ఏరియాలో ఉండే గిరిజనులకు కూడా షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనులకు ఉండే సదుపాయాలు కల్పిస్తాం.
- గిరిజన ప్రాంతాలకు ప్రత్యేకంగా 104, 108 సదుపాయాలు విస్తరిస్తాం

## ఆర్థికంగా వెనుకబడిన కులాల సంక్షేమం

సమాజంలో అగ్ర వర్ణాలుగా చలామణీ అవుతూ కూడా దుర్భర దారిద్ర్యంలో మగ్గుతున్న పేద కుటుంబాలకు అండదండలు అందించాలన్న ఆలోచనను అమలు చేసిన తొలి సీఎం వైఎస్సార్‌గారే. ఆయన ఆశయ సాధన కోసం ఆవిర్భవించిన పార్టీగా...

- బీసీలతో సమానంగా ఆదాయ పరిమితిని 2.5 లక్షలకు పెంచి విద్య, వైద్యం పథకాలైన ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తాం.
- ఆరోగ్యశ్రీ, పక్కా ఇళ్ళు వంటి వాటితో పాటు వైఎస్ఆర్ అమ్మ ఒడి పథకం ద్వారా కేజీ నుంచి పీజీ వరకు అమ్మ అకౌంట్‌లో డబ్బు జమచేసి మరీ ఉచిత విద్య అందిస్తాం.

## వికలాంగులకు

సమాజంలో వికలాంగులు పడుతున్న బాధ వర్ణనాతీతం. భౌతికంగా సవాళ్ళు ఎదుర్కొంటున్న వీరిలో ఉన్న నైపుణ్యాలు అసాధారణం అనటంలో ఎవరికీ ఎలాంటి భేదాభిప్రాయమూ లేదు. వివక్షనుంచి వికలాంగులు ఎదగటానికి వీలుగా తొలిసారి వికలాంగుల పెన్షన్‌ను వైయస్ఆర్ రూ.75 నుంచి రూ.500 వరకు పెంచారు.రూ.750 వరకు పెంచాలని నిర్ణయించిందీ మహానేతే. ఆ తరవాతి ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించటమే కాకుండా మొత్తంగా సామాజిక పెన్షన్లలో గడచిన నాలుగేళ్ళ తొమ్మిది నెలల కాలంలో ఒక్క పైసా కూడా పెంచింది లేదు. చంద్రబాబు నాయుడు తన తొమ్మిదేళ్ళ పాలనలో వికలాంగుల పెన్షన్లు ఎంతపెంచారంటే కేవలం రూ.25. భౌతికంగా సవాళ్ళను ఎదురొంటున్న వారిపట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని చాటుకుంటూ వారి పెన్షన్‌ను రూ.1000కి పెంచుతాం అని హామీ ఇచ్చింది. వికలాంగుల కార్పొరేషన్‌ను ఆర్థికంగా పరిపుష్టం చేయటానికి వైఎస్సార్ కాంగ్రెస్ కట్టుబడి ఉంటుంది. జిల్లాల స్థాయిలో వారికి శిక్షణ, ఉపాధి కల్పన కార్యక్రమాలను రూపొందిస్తుంది.

## హిందూ దేవాదాయ ధర్మాదాయ సంక్షేమం

- హిందూ దేవాలయాలలో పూజాదికాలు నిర్వహించే అర్చకులు, ఇతరుల సంక్షేమానికి మా పార్టీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది.
- దేవాలయాల నిర్వహణలో ప్రభుత్వ జోక్యాన్ని సాధ్యమైనంత వరకూ తగ్గించాలన్నదే మా అభిప్రాయం. .
- ఎండోమెంటు శాఖ గుర్తింపు పొందిన దేవాలయాల్లో ధూప, దీప నైవేద్యాలకు ప్రతి నెలా ఇచ్చే కనీస సొమ్మును రూ.2,500ను రూ. 5,000కు పెంచి, సకాలంలో అందేలా చూస్తాం.

హిందూ దేవాలయాల నిర్వహణకు, అర్చకుల సంక్షేమానికి వైయస్ఆర్ పలు చర్యలు తీసుకున్నారు. దేవాలయాల సక్రమ నిర్వహణకు తగిన విధాన పరమైన నిర్ణయాలు తీసుకునేందుకు ఏపీ ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు చేశారు. అర్చకులకు, దేవాలయాల సిబ్బందికి పలు సంక్షేమ కార్యక్రమాలను కూడా ఆయన ప్రవేశపెట్టారు. ప్రధాన ఆలయాల మరమ్మతులు, సదుపాయాల పెంపును భారీ స్థాయిలో చేపట్టి, సకాలంలో పూర్తిచేశారు. మరిన్ని ఆగమ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అర్చకులు, దేవాలయాల సిబ్బందికి వైద్య సదుపాయం కల్పించారు. అర్చకుల సంరక్షణకు, ఆగమ శాస్త్ర వ్యాప్తికి అనేక చర్యలు తీసుకున్న వారిలో వైయస్ఆర్ అగ్ర భాగాన ఉన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ అదే విధానాన్ని కొనసాగిస్తుంది.

- ఆరోగ్యశ్రీ, గృహ నిర్మాణం, భూముల కేటాయింపు పథకాల్లో తమను కూడా చేర్చాలని అర్చకులు పెట్టుకున్న అర్జీలను మేము సానుకూలంగా పరిశీలిస్తుంది.
- మతపరంగా జరిగే దాడులు, హింస నిరోధానికి కఠిన చట్టాలు తీసుకువస్తాం.
- మత పరమైన ఆరాధన కేంద్రాలకు ఇచ్చే విద్యుత్తును కమర్షియల్‌గా కాకుండా, డొమెస్టిక్‌గా పరిగణిస్తాం.



## మైనారిటీల సంక్షేమం

రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం కోసం వైయస్ఆర్ పలు చర్యలు తీసుకున్నారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాలలో ముస్లింలకు బీసీ (ఈ) కేటగిరి కింద 4 శాతం రిజర్వేషన్లు కల్పించారు. మైనారిటీల సంక్షేమం కోసం బడ్జెట్‌లో చేసే కేటాయింపులను వైయస్ఆర్ 10 రెట్లు పెంచారు. బెత్లహామ్ యాత్రకు చార్జీల్లో రాయితీని క్రిస్టియన్ మైనారిటీలకు కూడా వర్తింపజేశారు. అంతే కాకుండా కళ్యాణమస్తు తరహాలో మైనారిటీలలో కూడా సామూహిక వివాహ కార్యక్రమాలను జరిపించారు. స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్సుమెంట్ మైనారిటీలకు కూడా వర్తింపజేయటం ఆయన తీసుకున్న నిర్ణయాలలో ప్రధానమైనది. వీటన్నింటితో పాటు వైయస్ఆర్ అమ్మ ఒడి పథకాన్ని మైనారిటీలకు కూడా వర్తిం పజేస్తాం. మరిన్ని ఎక్కువ నిధులిచ్చి మైనారిటీ ఫైనాన్స్ కమిషన్‌ను పటిష్టం చేస్తాం.

- ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో ముస్లిం మైనారిటీలకు వైయస్ఆర్ కల్పించిన 4 శాతం రిజర్వేషన్లు ఇక ముందు కూడా కొనసాగుతాయి.
- మతపరంగా జరిగే దాడులు, హింస నిరోధానికి కఠిన చట్టాలు తీసుకువస్తాం.
- మత పరమైన ఆరాధన కేంద్రాలకు ఇచ్చే విద్యుత్తును కమర్షియల్‌గా కాకుండా, డొమెస్టిక్‌గా పరిగణిస్తాం.
- జీవో నంబర్ 747 దురుపయోగం కాకుండా అవసరమైతే సవరణలు తీసుకువస్తాం.
- మైనారిటీ విద్యా సంస్థలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తాం
- వక్ఫ్ ఆస్తులకు రక్షణ కల్పిస్తాం. చిన్నతరహా వ్యాపారాలు చేసుకునేందుకు ముస్లిం యువతకు ఆర్థిక సహాయం అందించే మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను పటిష్టపరుస్తాం. వారికి సంతృప్త స్థాయిలో(అర్హులందరికీ) గృహ నిర్మాణం చేపడతాం.
- నిరుద్యోగులైన మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కోసం 5 లక్షల వరకు వడ్డీ లేనిరుణాలు ఇస్తాం.
- ఆదాయం, అండ లేని మసీదులు, చర్చీల నిర్వహణ ఖర్చుగా నెలకు రూ. 4000నుంచి రూ. 5000 సహాయం అందిస్తాం.

**జూలై 8– 2011 నాడు మొదటి ప్లీనరీ సమావేశంలో ఈ క్రింది విధంగా మేం ఆమోదించిన తీర్మానానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటిస్తున్నాము.**

''కాలపరీక్షకు తట్టుకుని నిలిచిన ఆర్థిక విధానం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సొంతం. మేం చేయాల్సిందల్లా మా స్ఫూర్తిప్రదాత, మహానేత వైయస్ఆర్ చూపిన బాటలో నడవటమే. వచ్చే మూడు దశాబ్దాల్లో జీఎస్‌డీపీలో 10 శాతం వార్షిక వృద్ధి రేటు సాధించడం మా ప్రధాన లక్ష్యం. వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో 6 శాతం, ఉత్పత్తి, సేవల రంగంలో 10 శాతం పురోగతి సాధించాలన్నది మా ఆశయం. అంతర్జాతీయంగా పోటీపడేలా మన యువత నైపుణ్యాన్ని తీర్చిదిద్దడానికి మౌలిక, భౌతిక, సామాజిక సదుపాయాల విస్తరణకు మేం కట్టుబడి ఉన్నాం. గ్యాస్, బొగ్గు క్షేత్రాలు, 974 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతం వంటి ప్రకృతి ప్రసాదిత వనరులను రాష్ట్ర పౌరులందరి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా, సమర్థంగా వినియోగించుకోవడానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది. దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్ది, ఆర్థికాభివృద్ధి ఫలాలు అట్టడుగు వర్గాల వారికి అందేలా చేయటానికి మనకున్న విస్తృతమైన ఉన్నత విద్యా సంస్థల సేవలను కూడా వినియోగించుకుంటాం. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అగ్ర ప్రాధాన్యం ఇస్తుంది. ఇదంతా కూడా కొత్త సీసాలో పాత సారాలాగా కనిపించవచ్చు. అయితే, ఎల్లప్పుడూ మాకు స్ఫూర్తిగా నిలిచి, మార్గదర్శనం చేసే దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డిగారు ఆచరించి చూపిన మార్గంలో నడవడమే మా ప్రత్యేకత. వాస్తవానికి 2005–06లో 9.57 శాతం, 2006–07లో 11.18 శాతం, 2007–08లో 12.02 శాతం వృద్ధిరేటును రాష్ట్రం సాధించింది. దురదృష్టవశాత్తు అక్టోబర్ 2008, మార్చి 2010 మధ్య కాలంలో చోటు చేసుకున్న ఆర్థిక సంక్షోభం ప్రపంచంలోని ప్రతీ దేశాన్ని, దేశంలోని ప్రతీ రాష్ట్రాన్ని దెబ్బతీసింది. శుభవార్త ఏమిటంటే,.. ప్రపంచ ఆర్థిక రంగం మళ్ళీ గాడిన పడింది. జనహృదయ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డిగారు ప్రవేశపెట్టిన అన్ని పథకాలను ఎంతకాలం అవసరమైతే అంతకాలం కొనసాగించడానికే కాదు, మరింత పటిష్టంగా అమలు చేయడానికి కూడా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దీక్షబూనుతుంది. రాష్ట్ర ప్రజల ప్రాథమిక అవసరాలన్నింటినీ సంతృప్త స్థాయిలో తీర్చటానికి చిత్తశుద్ధితో, అంకిత భావంతో పనిచేస్తామని వాగ్దానం చేస్తున్నాం. రాష్ట్రంలోని ఏ ఒక్క పౌరుడూ విద్య, ఉద్యోగ అవకాశాలు, ఆరోగ్య పరిరక్షణ, పారిశుధ్యం, నివాసం లేదనకుండా చూడాలన్నదే మా ఉద్దేశం. భవిష్యత్తులో మా దృష్టిని పాలనా సంస్కరణలు, మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, వ్యవసాయాధారిత రంగాలు, ఉపాధి కల్పన, యువత, మహిళల సాధికారికత, విద్యుచ్ఛక్తి, పట్టణాభివృద్ధి రంగాల పైన కేంద్రీకరిస్తాం''



**జై హింద్**



మీ ఇంటి
పెద్దకొడుకు
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
ఫ్యాన్ గుర్తుకే మీ ఓటు

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ